చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
శనివారం
హైదరాబాద్
22.02.2025
సంపుటి : 15 సంచిక: 165
పేజీలు: 8 వెల: రూ.5
@ChattamTV



## కట్నం అడగకున్నా 498ఏ వర్తిస్తుంది

వరకట్న వేధింపుల నిషేధ చట్టంగా పేరొందిన ఐపీసీ సెక్షన్ 498ఏకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ సెక్షన్ కింద నేరం రుజువు చేసేందుకు భర్త వరకట్నం డిమాండ్ చేయాల్సిన అవసరం లేదని కోర్టు స్పష్టం చేసింది. వివాహిత పట్ల ఏ రకంగా క్రూరత్వం చూపినా ఈ చట్టం వర్తిస్తుందని పేర్కొన్నది. వరకట్నం కోసం డిమాండ్ చేయలేదనే కారణంతో ఓ వ్యక్తిపై నమోదైన 498ఏ కేసును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ వివాహిత దాఖలు చేసిన పిటిషన్‌ను తాజాగా జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బీ వరాలేతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది.రకమైన క్రూరత్వం చూపించినా లేదా వరకట్నం డిమాండ్ చేసినా ఐపీసీ సెక్షన్ 498ఏ వర్తిస్తుంది. శిక్షార్హమైన నేరం అవుతుంది' అని ధర్మాసనం స్పష్టం చేసింది.

# గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం

## కేసీఆర్, కిషన్‌రెడ్డి వస్తే చర్చించేందుకు సిద్ధం

- చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తా
- 12 ఏళ్లలో మోదీ, 10 ఏళ్లలో కేసీఆర్..
- 12 నెలల్లో కాంగ్రెస్ ఏం చేసిందో డిస్కషన్ చేద్దాం
- పదేళ్లలో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటరా?
- పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు
- నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో సీఎం రేవంత్ కామెంట్స్
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న ముఖ్యమంత్రి
- మహిళా సమాఖ్య సభ్యులకు ఏడాదికి రూ. 1000 కోట్ల ఖర్చుతో రెండు చీరలు అందిస్తామని ప్రకటన



**చట్టం , నారాయణపేట:** అన్నిరంగాల్లో మహిళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నారాయణపేటలో శుక్రవారం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దేశంలోనే మొదటిసారి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రభుత్వంలో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలు ఆత్మగౌరవంతో బతుకుతారని తమ ప్రభుత్వం ప్రగాఢంగా నమ్ముతోందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా స్వయం సహాయక సంఘాలను పునరుద్ధరించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో మహిళా శక్తి 67 లక్షల మంది ఉన్నారని చెప్పుకొచ్చారు. 600 ఆర్టీసీ బస్సులకూ మహిళలను యజమానులను చేశామని గుర్తుచేశారు. వెయ్యి మెగావాట్ల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేలా మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మహిళా స్వయం సహాయక ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకోవడానికి శిల్పారామం వద్ద స్టాల్స్ ఏర్పాటు చేసి ఇచ్చామన్నారు. త్వరలోనే మహిళా స్వయం సహాయక సంఘాలకు ఏడాదికి రెండు చీరలు కానుకగా ఇవ్వనున్నామని ప్రకటించారు. సొంత ఆడబిడ్డలకు అందించినట్లు నాణ్యమైన చీరలను అందించనున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

**పాఠశాలలపై ప్రత్యేక దృష్టి..**

రూరల్, అర్బన్ అనే తేడా లేదు.. తెలంగాణలో మహిళలంతా ఒక్కటే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చుకుందామని తెలిపారు. మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చేందుకు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మహిళల అభివృద్ధికి ఎలాంటి సహకారం కావాలన్నా అందించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. నిధులు తాము ఇస్తాం.. నిర్వహణ మీరు చేయాలని అన్నారు. గుడిని ఎంత పవిత్రంగా నిర్వహించుకుంటామో బడిని కూడా అలాగే నిర్వహించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. "పదేళ్ల పాటు ఏగ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించింది. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే.. ఏ నాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు.

**వైఎస్ఆర్, జగన్, చంద్రబాబుపై కామెంట్స్..**

గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదు. భీమ, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, సంగంబండం, కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదు. పదేళ్లలో పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఇవాళ చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదు. వైఎస్ఆర్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదు. నా మీద పగతో మక్తల్‌నారాయణపేటకొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారు. ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారు, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రిగా నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం.. చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తా. పదేళ్లలో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారు. మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దు. భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత నాది" అని సీఎం అన్నారు.

## రేవంత్.. నీ సవాల్ స్వీకరిస్తున్నా

- ఏ రోజు చర్చ చేద్దాము, ఎక్కడ చర్చ చేద్దామో నువ్వే చెప్పు
- నువ్వు చెప్పిన చోటికి, చెప్పిన సమయానికి వస్తా
- నీ కొడంగల్ నియోజకవర్గమైన సరే, చివరకు నీ ఇంట్లో అయినా సరే తప్పకుండా వస్తా
- సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌పై మాజీ మంత్రి హరీశ్ రావు కౌంటర్
- ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వని నువ్వు కేసీఆర్ మీద రంకెలేస్తావా అంటూ ఫైర్
- కృష్ణా జలాలను ఏపీ యథేచ్ఛగా తరలించుకుపోతుంటే ఆపడం చేతగాక విమర్శలా? అని ట్వీట్



**చట్టం , హైదరాబాద్:** పాలమూరు జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. పాలమూరు ప్రగతిపై పచ్చి అబద్ధాలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా జలాలను ఏపీ యథేచ్ఛగా తరలించుకపోతుంటే ఆపడం చేతగాక... బీఆర్ఎస్ మీద రంకెలేయడమేంటని ప్రశ్నించారు. టీడీపీ, కాంగ్రెస్ పాలమూరుకు తీరని ద్రోహం చేసింది రేవంత్ రెడ్డి. ఇదిచరిత్ర చెపుతున్న సత్యం. పాలమూరును దత్తత తీసుకున్న అని చెబుతూనే పడావు పెట్టిండు నీ గురువు చంద్రబాబు. పాలమూరు ప్రాజెక్టులను పెండింగ్ ప్రాజెక్టులుగా మార్చి... పాలమూరు ప్రజల బతుకుల్లో నిప్పులు పోసింది కాంగ్రెస్. పాలమూరును ఎండబెట్టిన పాపం కాంగ్రెస్, టీడీపీలదే. ఆ 2 పార్టీల్లో ఉన్న రేవంత్ రెడ్డికి ఆ రెండు పాపాల్లో వాటా ఉంది. నువ్వు వక్రీకరించినంత మాత్రాన చరిత్ర మారుతుందా...? నీ వక్రబుద్ధి ప్రజలకు తెలియకుండా పోతుందా..?" అని హరీశ్ రావు ప్రశ్నించారు. 'పోతిరెడ్డిపాడు నీళ్లు తరలిస్తుంటే హారతులు ఇచ్చి.. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఊడిగం చేసింది కాంగ్రెస్ నేతలే. అలాంటి చరిత్ర మరిచి రేవంత్ మాట్లాడటం గురివింద సామెతను గుర్తు చేస్తోంది. చంద్రబాబుకు ఊడిగం చేసినా మోదీకి భయపడి బడే భాయ్ అన్నా అది రేవంత్ రెడ్డికే సాధ్యం. రేవంత్ కు నీటి విలువ తెలియదు. నోటి విలువ తెలియదు. తెలిసింది ఒక్క అవినీతి నోట్ల విలువ మాత్రమే. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు అడ్డుపడుతూ కేసులు వేయించిన వ్యక్తివి నువ్వే' అని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.

**సవాల్ స్వీకరిస్తున్నా..**

కాంగ్రెస్ అధికారంలోకి రాకుంటే పాలమూరు ఎత్తిపోతల పూర్తి చేసి నారాయణపేట కొడంగల్ రైతుల కాళ్లు కడిగేవాళ్లమని హరీశ్ రావు అన్నారు. వలసలకు, ఆకలి చావులకు నిలయంగా మారిన పాలమూరు తలరాతను మార్చింది కేసీఆర్ అని స్పష్టం చేశారు. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చారని గుర్తు చేశారు. "పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో దాదాపు 12 లక్షల ఎకరాల ఆయకట్టుకు పాలమూరులో నీళ్లు అందించిన ఘనత మాది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తికాగానే మరో ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వని నువ్వు కేసీఆర్ మీద రంకెలేస్తావా..? సూర్యుడి మీద ఉమ్మేసినట్టే. 14 నెలల్లో ఒక్క చెక్ డాం కూడా కట్టని ముఖ్యమంత్రివి నువ్వు కేసీఆర్ గురించి మాట్లాడుతావా..? నీ 14 నెలల పాలన మీద చర్చకు నేను సిద్ధం. నీ సవాలును స్వీకరిస్తున్నా. ఏ రోజు చర్చ చేద్దాము, ఎక్కడ చర్చ చేద్దామో నువ్వే చెప్పు. నువ్వు చెప్పిన చోటికి, చెప్పిన సమయానికి వస్తా. నీ కొడంగల్ నియోజకవర్గమైన సరే, చివరకు నీ ఇంట్లో అయినా సరే తప్పకుండా వస్తా" అంటూ హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు.

## ప్రైవేటు టీచర్లు, లెక్చరర్ల సమస్యలపై గళమెత్తుతా?



**చట్టం , హైదరాబాద్, కరీంగనర్:** ఒక్క అవకాశం ఇచ్చి, ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రైవేటు స్కూళ్లలో పని చేసే ఉపాధ్యాయులు, కాలేజీల్లో పనిచేసే లెక్చరర్ల సంక్షేమం కోసం కృషి చేస్తానని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య తెలిపారు. ప్రైవేటు టీచర్లు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని, వారికి కనీస వేతనం అందాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన పలువురు ప్రైవేటు స్కూళ్ల టీచర్లు, లెక్చరర్లతో సమావేశమై మాట్లాడారు. "ప్రైవేటు పాఠశాలలో పనిచేసే వారికి జీవిత బీమా, హెల్త్ కార్డుల సౌకర్యం లేదు. ఎప్పుడైనా అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యా వ్యవస్థలో భాగంగా ఉన్న ప్రైవేటు టీచర్ల సంక్షేమానికి కృషి చేయాలి" అని ఆయన గుర్తు చేశారు. మహిళా ఉద్యోగస్థులకు 180 రోజుల జీతంతో కూడిన ప్రసూతి సెలవుల మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నట్లుగానే తమకు కూడా బీమా సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, కనీస వేతనాలు అందేలా చూడాలని ప్రైవేట్ స్కూల్ టీచర్లు, కాలేజీల లెక్చరర్లు ఎంతో కాలంగా కోరుతున్నారని, ప్రభుత్వాలు వారి మొరను ఆలకించడం లేదన్నారు. తనకు ఓటు వేసి ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే ప్రైవేటు టీచర్లు, లెక్చరర్ల సమస్యలపై మండలిలో పోరాటం చేస్తానని మల్క కొమరయ్య హామీ ఇచ్చారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న 60 శాతం మంది టీచర్లు, లెక్చరర్లు.. ఉద్యోగ భద్రత, పీఎఫ్ వంటి కనీస సౌకర్యాలకు నోచుకోకుండా బతుకు బండిని నెట్టుకొస్తున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు టీచర్ల గోడు వినడం లేదని ఆయన మండిపడ్డారు. ప్రైవేటు కాలేజీలకు సంబంధించిన ఫీజు రీయింబర్స్ మెంట్ , ట్యూషన్ ఫీజులు చెల్లించడంలో కూడా ప్రభుత్వం జాప్యం చేస్తోందని మండిపడ్డారు.

**ఉస్మానియా వర్సిటీ జేఏసీ మద్దతు..**

బీజేపీ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యను టీచర్లు గెలిపించాలని ఉస్మానియా వర్సిటీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ పిలుపునిచ్చారు. బీసీల ముద్దుబిడ్డ మల్క కొమరయ్యకు ఉస్మానియా వర్సిటీ జేఏసీ తరపున తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీరామ్ మాట్లాడారు. ప్రభుత్వ టీచర్లను ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ సర్కారు ఉన్నా ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ప్రభుత్వ టీచర్లకు సీపీఎస్(కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) కింద 19.5 శాతం ఇవ్వాల్సి ఉన్నా.. రాష్ట్ర ప్రభుత్వం 14 శాతమే చెల్లిస్తూ మోసం చేస్తోందని శ్రీరామ్ మండిపడ్డారు. అయితే, టీచర్లకు ఈ విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని మల్క కొమరయ్యనే తొలుత గుర్తించి.. పలు వేదికలపై ఈ విషయాన్ని లేవనెత్తారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో టీచర్ల సమస్యలపై లోతుగా విశ్లేషణ చేసిన వ్యక్తి మల్క కొమరయ్య మాత్రమేనని తెలిపారు. 317 జీవో రద్దు, గురుకుల టీచర్లకు నైట్ డ్యూటీల రద్దు, టీచర్లకు ఇతరత్రా పనులు అప్పగించకుండా బోధనకే పరిమితం చేయడం.. ఇవన్నీ జరగాలంటే మల్క కొమరయ్యను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## సఫారీలు సూపర్!




- ఆఫ్ఘాన్‌పై న్యూజిలాండ్ ఘన విజయం
- 107 పరుగుల తేడాతో భారీ విక్టరీ
- బ్యాటింగ్, బౌలింగ్‌లో న్యూజిలాండ్ ప్లేయర్ల హవా

**చట్టం , స్పోర్ట్స్:** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు తమ తొలి మ్యాచ్‌లో అదిరే బోణీ కొట్టింది. కరాచీ వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో 107 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా.. ఆఫ్ఘనిస్థాన్ ముందు 316 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. తొలుత బ్యాటింగ్ లో దుమ్మురేపిన సఫారీలు... ఆ తర్వాత బౌలింగ్ లోనూ బెంబేలెత్తించారు. ఫలితంగా భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆఫ్ఘనిస్థాన్ 208 పరుగులకే కుప్పకూలింది. అయితే, అఫ్గాన్ బ్యాటర్లలో రహ్మత్ షా (90) ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకుండా పోయింది. రహమత్ షా మినహా మరే ఆటగాడు కనీసం 20 పరుగులు కూడా చేయకుండా పెవిలియన్ చేరాడు. ఇక దక్షిణాఫ్రికా బౌలర్లలో కగిసో రబడ మూడు వికెట్లు తీయగా.. లుంగీ నిగిడి, వియాన్ ముల్డర్ రెండేసి వికెట్లు పడగొట్టారు. ఇక మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్ తలో వికెట్ దక్కించుకున్నారు.

**రషీద్ ఖాన్ ఒక్క వికెట్ కూడా..**

సఫారీ బ్యాటర్లలో ఓ పెనర్ ర్యాన్ రికెల్టన్ అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. మరో ఓపెనర్ టోనీ డిజోర్జీ తొందరగా ఔటైనప్పటికి రికెల్టన్ మాత్రం మెరుపులు మెరిపించాడు. రికెల్టన్ కేవలం 106 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్‌తో 103 పరుగులు చేసి ఔటయ్యాడు. ర్యాన్ మంచి ఊపులో ఉండగా దురదృష్టవశాత్తూ రనౌట్ రూపంలో పెవిలియన్‌కు చేరాడు. అతడితో పాటు కెప్టెన్ టెంబా బావుమా(58), రాస్సీ వండర్ డస్సెన్(52), ఐడైన్ మార్‌క్రమ్(52 నాటౌట్) హాఫ్ సెంచరీలతో మెరిశారు. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 315 పరుగులు సాధించింది. అఫ్గానిస్తాన్ బౌలర్లలో మహ్మద్ నబీ రెండు వికెట్లు పడగొట్టగా.. ఫరూఖీ, ఒమర్జాయ్ తలా వికెట్ సాధించారు. స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ ఒక్క వికెట్ కూడా పడగొట్ట లేకపోయాడు. ఈ టోర్నీలో భాగంగా నేడు ఆస్ట్రేలియా - ఇంగ్లండ్ జట్లు (గ్రూప్ బీ) తలపడనున్నాయి.

## తెలంగాణకు వస్తే తన్ని పంపించేశాం

- 9 ఏండ్లలో చంద్రబాబును అడుగు కూడా పెట్టనివ్వలేదు
- దాచిపెట్టుకున్న కృష్ణా నీళ్లను ఏపీ ఎత్తుకెళ్తున్నా ప్రభుత్వం చోద్యమేనా?
- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి హాట్ కామెంట్స్



**చట్టం , హైదరాబాద్:** తెలంగాణకు ఏమైనా ద్రోహం జరిగిందంటే దానికి కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, చంద్రబాబు నాయుడు, ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డి బాధ్యులని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. నీటి వాటాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీస సోయి లేదని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కృష్ణా నీళ్ల దోపిడీ జరుగుతున్నదని, అడ్డుకోవాలని హరీశ్ రావు సలహా ఇచ్చారన్నారు. శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల్లో వాటాకు మించి ఏపీ నీళ్లు తీసుకెళ్తున్నదని చెప్పారు. సాగర్ ఎడమ కాలువ కింద సాగు, తాగు నీటికి ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మన హక్కుగా ఉన్న 123 టీఎంసీల గురించి మాట్లాడాలన్నారు. నీటి విషయంలో మంత్రులు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలపై మాట్లాడటం మానేసి కేంద్రం, చంద్రబాబును ప్రశ్నించాలని సూచించారు. కాంగ్రెస్ అవినీతి గురించి ప్రజలే మాట్లాడుకుంటున్నారని చెప్పారు.

**50 శాతం వాటా కోసం..**

పదేండ్ల కేసీఆర్ పాలనలోసాగు తాగు నీళ్లకు ఎలాంటి కష్టం రాలేదు. రేవంత్ రెడ్డి మాట్లాడిన చెత్తనే కేసీఆర్ మీద ఉత్తమ్ మాట్లాడుతున్నారు. ఆయన మాట్లాడాల్సింది కేంద్రం మీద. పక్క రాష్ట్రం చంద్రబాబు మీద, ఏపీలో ప్రాజెక్టుల మీద. ప్రాజెక్టుల విషయంలో జగన్, చంద్రబాబు ఒకే వైఖరితో ఉన్నారు. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రాజెక్టులు కడుతుంటే కాంగ్రెస్ నేతలు కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకున్నారు. పోతిరెడ్డిపాడును వ్యతిరేకించి ఆనాడు మా పార్టీ వైఎస్ కేబినెట్ నుంచి బయటకు వచ్చింది. మాట్లాడుకుంటే తెలంగాణకు కాంగ్రెస్ చేసిన ద్రోహ చరిత్ర చాలా ఉంది. కృష్ణా జలాల్లో 50 శాతం వాటా కోసం ప్రయత్నిస్తున్నామని ఉత్తమ్ అంటున్నారు. ముందు ఉన్న పంటలను కాపాడటంపై దృష్టి పెట్టాలి. మోదీకి, చంద్రబాబుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి భయపడుతున్నారు. కేసీఆర్‌ను విమర్శించడానికి కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి సిగ్గుండాలి. కేంద్ర మంత్రులుగా ఉన్న వారికే కేఆర్ఎంబీ అధికారులతో మాట్లాడి తెలంగాణకు రావల్సిన నీళ్లు సాధించడం చేతకాదా' అని జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు.

# సెక్రటేరియట్ ఖర్చు రూ. 1500 కోట్ల అంచనా



**చట్టం, హైదరాబాద్:** సచివాలయ నిర్మాణం, వ్యయం అంశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన సచివాలయానికి వెచ్చించిన నిధులు, నిర్మాణం, నాణ్యత, ఐటీ పరికరాల కొనుగోలు అంశాలను తేల్చాలని విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. సర్కారు ఆదేశాలతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం వింగ్‌ల వారిగా విచారణ మొదలుపెట్టింది. ఈ విచారణలో సచివాలయం నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఐటీ విభాగంపై విజిలెన్స్ ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఆ నివేదికలో సెక్రటేరియట్ లో మొత్తం కంప్యూటర్స్, ఫోన్స్, హార్డ్‌వేర్, టీవీలు, ఎలక్ట్రానిక్స్ సహా కలిపి రూ. 320కోట్లకు పైగా ఖర్చు దాటిందని విజిలెన్స్ పేర్కొంది. కనీస నిబంధనలు పాటించకుండా ఐటీ విభాగానికి చెందిన పరికరాలను కొనుగోలు చేసినట్లు తేల్చింది. బిల్లులు మంజూరు చేయకుండానే నిధులను విడుదల చేసినట్లు గుర్తించింది. రూ. 320 కోట్లకు పైగా నిధుల విడుదలకు ఎలాంటి ఆధారాలు లేవని తేల్చేసింది. ఇప్పటివరకు ప్రభుత్వం సెక్రటేరియట్ వర్క్ కంప్లీషన్ సర్టిఫికెట్ ఇవ్వలేదు. దాదాపుగా ఇప్పటివరకు రూ. 500 కోట్ల నుంచి రూ.600 కోట్ల వరకు ప్రభుత్వం సదరు సంస్థకు నిధులను విడుదల చేసింది. మొత్తం అంచనా రూ. 1500 కోట్ల వరకు ఉంటుందని విజిలెన్స్ తాత్కాలిక రిపోర్టులో పేర్కొంది.

# తాజ్ బంజారా హోటల్ సీజ్




**చట్టం , హైదరాబాద్:** బంజారాహిల్స్ తాజ్ బంజారా హోటల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. గత రెండేళ్లుగా పన్ను చెల్లించకపోవడంతో ఈ మేరకు అధికారులు సీజ్ చేశారు. పన్ను చెల్లించాలని పలు మార్లు నోటీసులు ఇచ్చినా హోటల్ యాజమాన్యం స్పందించలేదు. దీంతో అధికారులు హోటల్‌ను సీజ్ చేశారు. మొత్తం రూ. కోటి 47 లక్షల టాక్స్ పెండింగ్ ఉందని, పన్ను చెల్లించాలని.. జీహెచ్ఎంసీ అధికారులు 5 సార్లు నోటీసులు ఇచ్చిన హోటల్ యాజమాన్యం స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన తాజ్ బంజారా హోటల్‌కు జీహెచ్ఎంసీ అధికారుల షాక్ ఇచ్చారు. గడిచిన రెండు సంవత్సరాలుగా హోటల్ నిర్వాహకులు జీహెచ్ఎంసీకి పన్ను బకాయిలు చెల్లించలేదు. దీనిపై పలుమార్లు నోటీసులు ఇచ్చారు. అయినా హోటల్ నిర్వాహకుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పరిస్థితి గమనించిన జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం ఉదయం హోటల్‌ను సీజ్ చేశారు.

# మంత్రి సభాస్థలి పరిశీలన



**చట్టం, కొత్తకోట :** మండలం లోని సంకిరెడ్డిపల్లి గ్రామ శి వారులో పామాయిల్ కంపె నీ శంకుస్థాపనకు వస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సభా స్థలాన్ని ఎస్పీ రావుల గిరిధ ర్ శుక్రవారం పరిశీలించా రు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. మంత్రి పర్యట న సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. సభలో పాల్గొనే ప్రజా ప్రతినిధులకు, రైతులకు ఇబ్బందులు రాకుండా చూస్తామన్నారు. అలాగే ప్రోటోకాల్ పాటించ డం జరుగుతుందన్నారు. విధుల్లో నిర్లక్ష్యం లే కుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అ ధికారులను ఆదేశించారు. ఎస్పీ వెంట డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు, సీఐ నరేష్ ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**చట్టం, జగిత్యాల:** పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను, పోలీస్ కమిషనర్లను, ఎస్పీలను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఎమ్మెల్సీ ఎన్నికలపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని సూచించారు. ఎన్నికల కోడ్ నిబంధనలను ఆయా జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మేర సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు తనిఖీ చేయాలని పేర్కొన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు. వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మేర పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అందే విధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జగిత్యాల ఐడీఓసీ కార్యాలయం నుంచి కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పి అశోక్ కుమార్, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు జివాకర్ రెడ్డి, శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎల్‌ఆర్ఎస్ పేరుతో రూ. 50 వేల కోట్ల దోపిడీకి స్కెచ్



**చట్టం, పెద్దపల్లి:** తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని డబ్బులు వసూలు చేస్తారా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే కేంద్ర బడ్జెట్‌పై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం పెద్దపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఎల్ఆర్ఎస్ పేరుతో రూ.50వేల కోట్ల దోపిడీకి కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని ఆరోపించారు. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని, ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తారా? అంటూ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో మీరు ఇచ్చిన హామీ ఇదే(ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని కాంగ్రెస్ నేతలు మాట్లాడిన వీడియో). ఇప్పుడు ఎందుకు మాట మార్చుతున్నారు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బర్త్, డెత్ రెగ్యులరైజేషన్ స్కీంలను కూడా ప్రవేశపెడతారేమో అంటూ ఎద్దేవా చేశారు.

**పీఆర్సీ జాప్యంతో ఉద్యోగులకు నష్టం...**

ఉద్యోగ, ఉపాధ్యాయులు తొలి పీఆర్సీ జాప్యం వల్ల 21 నెలల పాటు నష్టపోయారని బండి సంజయ్ తెలిపారు. ఇప్పుడు రెండో పీఆర్సీని నేటికీ అమలు చేయకపోవడం వల్ల 20 నెలలుగా నష్టం జరుగుతూనే ఉన్నా కాంగ్రెస్ పట్టించుకోవడం లేదన్నారు. 5 డీఏలు పెండింగ్ లో పెట్టిందని, సరెండర్ లీవ్స్ ఎన్ క్యాష్‌మెంట్ చేసుకునే అవకాశం లేదన్నారు. ఆఖరికి జీతం పైసల్లోంచి దాచుకున్న జీపీఎఫ్, గ్రాట్యుటీ పైసలు కూడా ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుల గణన అంతా తప్పుల తడకలా ఉందన్నారు బండి సంజయ్. బీసీ జనాభాను తగ్గించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. బీసీ జాబితాలో ముస్లింలను ఎట్లా కలుపుతారని ప్రశ్నించారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెబుతూ అందులో 10 శాతం ముస్లింలకు ఇస్తే... ఇక మిగిలేది 32 శాతమే అని గుర్తు చేశారు. ముస్లిం రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# నిర్లక్ష్యమే నిండు ప్రాణాలకు ముప్పు.. అవగాహనతో గుండె జబ్బులను నివారించవచ్చు

- వయస్సు రిత్యా,వంశ పారపర్యంగా గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉంది
- ప్రతి గుండె నొప్పి గ్యాస్ ప్రాబ్లం కాదు.
- నిర్లక్ష్యం చేస్తే నిండు ప్రాణం కోల్పోతారు.
- అవగాహన కల్పిస్తే 90 శాతం గుండె నొప్పి వచ్చిన ప్రాణాలను కాపాడుకోవచ్చు... శాలిని గుండె హాస్పిటల్ వైద్యులు కళ్యాణ్ కూరపాటి నిజామాబాద్.







**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** మన శరీరంలో అత్యంత కష్టపడి పనిచేసే కండరం గుండె. ఇది మొత్తం శరీరానికి రక్తాన్ని పంపుతుంది, తద్వారా తనతో సహా అన్ని శరీర భాగాలకు పోషకాలు మరియు ఆక్సిజన్ అధికంగా ఉండే రక్తాన్ని సరఫరా చేస్తుంది. అంతటి ప్రాధాన్యతను సంతరించుకున్న గుండెకు రక్తాన్ని సరఫరాలో అంతరాయం ఏర్పడితే గుండెకు తగినంత రక్తం లభించదు.ధమని గోడల లోపల కొవ్వు మరియు కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు గుండెకు రక్తం సరఫరా అంతరాయం ఏర్పడి వచ్చే నొప్పి గుండె జబ్బులకు దారి తీస్తుంది.



ముఖ్యంగా ప్రజలు గుండె జబ్బుల పై అవగాహన కల్గి ఉంటె 90 శాతం గుండె నొప్పి వచ్చిన ప్రాణాపాయ స్థితి నుండి ప్రాణాలను కాపాడుకోవచ్చని శాలిని గుండె హాస్పిటల్ వైద్యులు కళ్యాణ్ కూరపాటి అంటున్నారు. గుండె జబ్బులపై అవగాహన కల్పించాలనే ప్రజలకు ఉద్దేశ్యంతో చట్టం దినపత్రిక నిజామాబాద్ ప్రతినిధితో శాలిని గుండె ఆసుపత్రి నిజామాబాద్ వైద్యులు కళ్యాణ్ కూరపాటి తో ముఖాముఖి.

**గుండె జబ్బులు రావడానికి కారణం..**

వయస్సు రిత్యా గుండె జబ్బులు వస్తాయి. అంతే కాకుండా వంశ పారంపర్యంగా కూడా గుండె జబ్బులు రావడానికి అవకాశం ఉంది. మగవాళ్ళకు 45 సంవత్సరాల తర్వాత ఆడవాళ్లకు 65 సంవత్సరాల తర్వాత గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా బీపి,షుగర్,స్థూలకాయం ఉన్నవాళ్ళకు గుండె జబ్బులు త్వరగా వచ్చే అవకాశం ఉంటుది. అదేవిధంగా ధుమాపానం, మద్యం సేవించే,జంక్ ఫుడ్స్ ఎక్కువగా తినే వాళ్ళకు సైతం వయస్సుతో సంబంధం లేకుండా గుండె జబ్బులు వస్తాయి.

**గుండెపై కొలెస్ట్రాల్ యొక్క ప్రభావాలు :**

కొలెస్ట్రాల్ అనేది ఒక రకమైన కొవ్వు. ఇది శరీరంలో కీలకమైన పనితీరును అందిస్తుంది. కొలెస్ట్రాల్ ధమనులలో పేరుకపోయి రక్త సరఫరాను నివారిస్తుంది. దీంతో గుండెపోటు దారి తీస్తుంది. కొలెస్ట్రాల్ మనం ఆహారం తీసుకోవడంలో 65 శాతం శరీరంలో తయారవుతుంది. 35 శాతం ఆహారం ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం మరియు తగినంత శారీరక శ్రమను నిర్వహించడం ద్వారా శరీరంలో కొలెస్ట్రాల్ యొక్క పెరుగుదలను నివారించవచ్చు. యువత కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలి. శాలిని గుండె ఆసుపత్రిలో ప్రతి సోమవారం ఉచితంగా గుండె పరిక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్యులు కళ్యాణ్ కూరపాటి పేర్కొంటున్నారు. అత్యాధునిక యంత్రాలు అందుబాటులో ఉన్నాయని హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రిలో ఉన్నటువంటి సౌకర్యాలతో అతి తక్కువ ధరలకే నాణ్యమైన గుండె సంబధిత చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. దీంతో గ్రామీణ ప్రాంత ప్రజలు,నిజామాబాద్ జిల్లా పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరుతున్నారు.

**సిగరెట్ ధూమపానం గుండెపై ఎలా ప్రభావం చూపుతుంది :**

సిగరెట్ తాగడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. మంచి కొలెస్ట్రాల్ తగ్గుతుంది. చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది మరియు ధమనుల లైనింగ్ కణాలను దెబ్బతీస్తుంది. మరీ ముఖ్యంగా ధమనులలో రక్తం గడ్డకట్టేలా చేస్తుంది. యువ రోగులలో గుండెపోటుకు ప్రధాన కారణాలలో ధూమపానం ఒకటి.




ఏదైనా కొలెస్ట్రాల్ స్థాయిలో, డయాబెటిక్ వ్యక్తులకు గుండెపోటు మరియు స్ట్రోక్ వచ్చే ప్రమాదం 23 రెట్లు ఎక్కువగా ఉంటుంది. డయాబెటిక్ లేని వ్యక్తి కంటే డయాబెటిస్ ఉన్న వ్యక్తి గుండెపోటుతో చనిపోయే అవకాశం ఎక్కువగా ఉంది.

**గుండె జబ్బు నివారణ చర్యలు :**

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఫాస్ట్ ఫుడ్స్, కూల్ డ్రింక్స్ తీసుకోవద్దు. కొవ్వు తక్కువగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలి. ప్రతిరోజూ పండ్లు మరియు కూరగాయలను తినాలి. ముఖ్యంగా రోజుకు 6 గ్రాముల కంటే తక్కువ ఉప్పు తినాలి. ప్రతి రోజు తప్పకుండా వ్యాయామం చేయాలి. వ్యాయామం స్థూలకాయాన్ని తగ్గిస్తుంది, మధుమేహం మరియు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది మరియు చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని సగానికి తగ్గించవచ్చు. ధూమపానంమానేయడం వల్ల క్యాన్సర్లు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు మరియు ఇతర వాస్కులర్ వ్యాధులను నివారించడం వంటి గుండె జబ్బులను నివారించడంకంటే చాలా ఎక్కువ ప్రయోజనాలు ఉన్నాయి.

**శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి విలువలు :**

LDL కొలెస్ట్రాల్ 100 mg/dl కంటే తక్కువ (గుండె జబ్బు ఉన్న రోగులకు 70 mg/dl కంటే తక్కువ) మొత్తం కొలెస్ట్రాల్ 200 mg/dl కంటే తక్కువగా ఉండాలి మరియు HDL కొలెస్ట్రాల్ 40 mg/dl కంటే ఎక్కువగా ఉండాలి. పెద్దలందరూ తప్పనిసరిగా తమ కొలెస్ట్రాల్ స్థాయిలను పరీక్షించుకోవాలి మరియు సాధారణమైతే ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి తిరిగి పరీక్షించబడాలి. అసాధారణంగా ఉంటే, వారు జీవనశైలి మార్పు మరియు అవసరమైన మందులతో స్థాయిలను సాధారణీకరించడానికి పని చేయాలి. సాధారణ రక్తపోటు : సరైన స్థాయిలు 120/80 mmHg గా ఉండేట్లు జాగ్రత్తలు తీసుకోవాలి.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి



**చట్టం, కరీంనగర్ :** పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయా లని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలతో వీడియా కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ ఈ నెల 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, నిబంధనలను జిల్లాల్లో పకడ్బందీగా అమలుచేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు, పరికరాల ద్వారా ఓట్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు ఉండేలా చూడాలని అన్నారు. సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 7.30కు మాక్ పోలింగ్ నిర్వహించాలని, సరిగ్గా 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని ఆదేశించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సిబ్బందిని ఎంపిక చేసి శిక్షణ ఇచ్చామని అన్నారు. 36 మంది మైక్రో అబ్జర్వర్లను, 144 మంది ప్రిసైడింగ్ అధికారులను, 373 మంది పోలింగ్ అధికారులను ఎన్నికల కోసం నియమించామని అన్నారు. జిల్లాలో మొత్తం 30 ప్రాంతాల్లో 103 పోలింగ్ కేంద్రాలున్నాయని అన్నారు. వీరందరికీ శిక్షణ ఇచ్చామని తెలిపారు. పోలింగ్ స్లిప్పుల ప్రక్రియ పూర్తికావస్తుందని అన్నారు. పోలింగ్ మెటీరియల్ రవాణాకు రూట్ మ్యాప్ సిద్ధం చేసి, వాహనాలను సమకూర్చుకున్నామని అన్నారు. వివిధ జిల్లాల నుంచి కరీంనగర్ రిసిప్షన్ సెంటర్‌కు వచ్చే బ్యాలెట్ బాక్సులకు కరీంనగర్‌లో అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. రిసిప్షన్ కేంద్రాల వద్ద ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ స్థానాలకు వేర్వేరుగా రిసిప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. బ్యాలెట్ బాక్స్‌ల ఓవర్ ఆయిలింగ్ ప్రక్రియ పూర్తి అయిందని అన్నారు. రాజకీయ పార్టీలతో సమావేశం ఇప్పటికే నిర్వహించామని అన్నారు. పోలీసు శాఖ సమన్వయంతో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్వో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# వాహన తనిఖీలు ముమ్మరం



**చట్టం, కరీంనగర్:** కరీంనగర్ పట్టణంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. కొందరు ద్విచక్రవాహనాలు, కార్లకు ఎలాంటి నెంబర్‌ప్లేట్ లేకుండా లేదా ఇతర వాహనాల నెంబరు ప్లేట్‌లను తగిలించుకుని తిరుగుతున్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తూ కేసులు, జరిమానాల నుంచి తప్పించుకుంటున్న ఘటనలు పెరిగిపోవడంతో పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. కొందరు మైనర్‌లు, యువకులు నెంబరు ప్లేట్‌లు లేకుండా ద్విచక్రవాహనాలతో తిరుగుతూ ట్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్ రైడింగ్, ఓవర్‌స్పీడ్, సిగ్నల్ జంప్ వంటి ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. మరో వైపు చెయిన్ స్నాచింగ్, తాళంవేసి ఉన్న ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పపడటం, మద్యం సేవించి, అతివేగంతో రోడ్డు ప్రమాదాలు చేయటం వంటి తీవ్రమైన సంఘటనల్లో నిందితులు నెంబర్‌ప్లేట్‌లు లేకుండా వాహనాలను ఉపయోగిస్తున్నారు. దీంతో ఆయా కేసుల్లో నేరస్థులను పట్టుకోవటం పోలీసులకు కష్టంగా మారింది. ఇటువంటి నేరాలకు పాల్పడుతున్న నిందితులకు చెక్ పెట్టేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. ఈ మేరకు కరీంనగర్‌లో ఇక నుంచి రోజూ ట్రాఫిక్ పోలీసులతోపాటు ఎక్కడికక్కడ సివిల్ పోలీసులు వాహనాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. కరీంనగర్ పట్టణంలో నిత్యం ఎక్కడో ఒక చోట క్షుణ్ణంగా వాహనాలను తనిఖీ చేయటం ప్రారంభించారు. రెండు నెలల్లో కరీంనగర్‌లో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 200కుపైగా వాహనాలు పట్టుబడ్డాయి. ఈ వాహనాలకు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించినందుకు వాహన యజమానులకు జరిమానా విధించారు. అనంతరం అక్కడికక్కడే వారి వాహనాలకు నెంబర్‌ప్లేట్‌లు బిగింపజేసి, ట్రాఫిక్ పోలీసు ఠాణాలోనే కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. మరోసారి ఇటువంటి ట్రాఫిక్ ఉల్లంఘనటకు పాల్పడితే భారీ జరిమానా విధించటంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేస్తామని, కోర్టుకు పంపిస్తామని హెచ్చరిస్తున్నారు. శుక్రవారం కరీంనగర్‌లోని ఆర్టీసీ బస్టాండ్, తెలంగాణ చౌక్, కోర్టు చౌరస్తా ప్రాంతాల్లో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టగా నెంబర్‌ప్లేట్‌లు లేని 70 వాహనాలు పట్టుబడ్డాయి.

# బ్యాలెట్ పేపర్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి



**చట్టం, కరీంనగర్ :** కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎన్నికల ప్రతి బ్యాలెట్ పేపర్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా అభ్యర్థుల సమక్షంలో బ్యాలెట్ పేపర్ల పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి బ్యాలెట్ పేపర్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఏదైనా బ్యాలెట్ పేపర్లు రిమార్కులు ఉంటే నిర్ణీత ఫారం పూరించాలని, ఆ బ్యాలెట్ పేపర్ వరుస సంఖ్య నమోదు చేయాలని అన్నారు. ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ప్రతి బ్యాలెట్ పేపరును అభ్యర్థుల సమక్షంలో అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. బ్యాలెట్ పేపర్లపై ఉన్న వరుస సంఖ్య, ఫొటోలు, అభ్యర్థుల పేర్లు తదితర వివరాలను సరిచూశారు. అభ్యర్థులు, అభ్యర్థుల తరపున వచ్చిన ఏజెంట్లు బ్యాలెట్ పేపర్ల తనిఖీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి జలాల పంపిణీ కోసం దీక్ష చేయండి



**చట్టం, వనపర్తి :** ఇరు రాష్ట్రాల మ ధ్య ప్రధాన సమస్యగా ఉన్న నీటి జలాల పంపిణీ కోసం అధికార కాం గ్రెస్ పార్టీ ఢిల్లీలో ప్రధాని కార్యాల యం ముందు దీక్ష చేయాలని, ఆ దీక్షలో పార్టీలకు అతీతంగా పాల్గొని మద్దతు తెలుపుతామని మాజీ మం త్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవా రం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో విలేకరుల స మావేశంలో మాట్లాడారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డికి సాగునీటి రంగంపై అవగాహన లేదని మండిపడ్డారు. నీటి జలాల పంపిణీ కోసం కేంద్రంపై పోరాటం చేసి ఇరు రాష్ట్రాలకు 50 శాతం పంపిణీ చేసేలా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నాగార్జున సాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృష్ణా జలాలను ఈ ఒక్క సీజన్‌లోనే 660 టీఎంసీల నీళ్లు వాడుకుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ రాష్ట్ర మంత్రులకు, ఎ మ్మెల్యేలకు రాష్ట్ర అభివృద్ధిపై కనీసం అవగాహన కూడా లేదని విమర్శించారు. 2019లోనే ఇరు రాష్ట్రాలకు కృష్ణా జలాల వాటాను పంపిణీ చేయాలని రిక్వెస్ట్ చేసినా ఆనాడు కేంద్రం పట్టించుకోలేదన్నారు. ప్రధాన కారణం ఆనాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇద్దరు స్నేహితులు కాబట్టి ఆనాడు కేంద్రం ఈ సమస్యను పరిష్కరించకుండా నానబెట్టుకుంటూ వచ్చిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కేంద్రంపై పోరాటం చేసి నీటి జలాల పంపిణీ సమస్యను పరిష్కరించాలన్నారు. అన్ని రంగాల్లో ఈ ప్రభుత్వం విఫలమైందని, మంత్రులకు ఎమ్మెల్యేలకు వ్యక్తిగత విమర్శలు తప్ప అభివృద్ధిపై ధ్యాస లేదని మండిపడ్డారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ మునిసిపల్ చైర్మన్ రమేష్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ అశోక్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ప్రయోజనాల దృష్ట్యా నీటిని పంపింగ్ చేయండి..

- ఆందోళనలో ఉన్న అన్నదాతలను ఆదుకోవాలి...
- యాసంగి పంట కాలం పూర్తి అయ్యేంత వరకు పంట పొలాలకు సాగునీటిని అందించాలి...
- రంగనాయక సాగర్ లో రెండు విడుతలుగా నీటిని పంపింగ్ చేయాలి...
- రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి లేఖ
- రైతుల పక్షాన విజ్ఞప్తి చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు...



**చట్టం సిద్ధిపేట ప్రతినిధి :** సిద్ధిపేట నియోజకవర్గం లో గత నాలుగు సంవత్సరాల నుండి యాసంగి పంటకు నియోజకవర్గ ప్రాంతం లోని రంగనాయక సాగర్ కాల్వల ద్వారా రైతుల పంట పొలాలకు సాగు నీటిని అందిస్తున్నామని. ఈ యేట యాసంగి పంటకాలం పూర్తి అయ్యే వరకు సాగు నీటిని అందించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి రైతుల పక్షాన లేఖ ద్వారా కోరిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు... నియోజకవర్గం లో గత నాలుగు సంవత్సరాల నుండి యాసంగి పంటకు నియోజకవర్గ ప్రాంతం లోని రంగనాయక సాగర్ కాల్వల ద్వారా రైతుల పంట పొలాలకు సాగు నీటిని అందిస్తున్నామని లేఖలో పేర్కొన్నారు..దాని వలన రైతులకు మంచి పంట రాబడి పెరిగింది. రంగనాయక సాగర్ కింద ఇలా ప్రతి యేటా గణనీయంగా పంట రాబడి పెరుగుతుందన్నారు.ఈ ఏటా 50వేల ఎకరాల పంట ఉన్నదని లేఖ లో పేర్కొన్నారు.రంగనాయక సాగర్ లో ఇటీవల మీరు 2.4 టి ఎం సిల నీళ్లు పంపింగ్ చేశారని ప్రస్తుతం రంగనాయక సాగర్ లో 1.85 టీ ఎం సి ల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు.. యాసంగి పంటకు పూర్తి స్థాయిలో నీరు అందాలి అంటే ఇంకా 2.5 టి ఎం సి ల నీళ్లు అవసరం ఉన్నాయన్నారు . కావున మిడ్ మానేరు నుండి రెండు విడుతలుగా రంగనాయక సాగర్ లోకి నీళ్లు పంపింగ్ చేయాలనీ ఇరిగేషన్ అధికారులను ఆదేశించగలరని విజ్ఞప్తి చేశారు.రైతు లు సాగు నీళ్లు లేక తీవ్ర ఆందోళన లో ఉన్నారని గుర్తు చేసారు..గత నాలుగు సంవత్సరాల నుండి యాసంగి కి రైతులకు సాగు నీరు అందించిన ట్టు గా ఈ యాసంగి పంట కాలం పూర్తి అయ్యేఅంత వరకు రైతుల పంట పొలాలకు సాగు నీరు అందిచాలని సిద్ధిపేట నియోజకవర్గ రైతుల పక్షాన తమరికి విజ్ఞప్తి చేయుచున్నట్లు లేఖ ద్వారా కోరారు..

## మాతృ భాష గొప్పదనం ఎనలేనిది



**భూపాలపల్లి చట్టం ప్రతినిధి :** మాతృభాష గొప్పదనం ఎనలేనిది అని మాతృభాషలో మాట్లాడడం మన జన్మ హక్కు అని మహముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ములుగు పల్లె ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి తెలుగు ఉపాధ్యాయులు పేనుకల యాదగిరి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి మాట్లాడుతూ అమ్మనైన కమ్మని తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల పైన ఎంతో ఉందన్నారు. తెలుగు భాష యొక్క గొప్పదనం గూర్చి వివరించారు. తెలుగు భాషలోనే ఆత్మీయత అనుబంధం ఇమిడి ఉన్నాయని, విద్యార్థులు మాతృభాష పైన మమకారం పెంచుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు. అనంతరం తెలుగు భాష ఉపాధ్యాయులు యాదగిరి మాట్లాడుతూ యునెస్కో 2000 సంవత్సరం ఫిబ్రవరి 21 నుంచి మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహిస్తుందని అందులో భాగంగా మన తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ప్రజలు మాతృభాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని తెలుగు భాషను ప్రతి ఒక్కరు అభిమానించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్ నాయక్ సకారం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, చంద్రకళ, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**చట్టం నవీపేట్:** నవీపేట్ మండలం అభంగపట్నం గ్రామంలో బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిర ఇంచార్జ్ హనుమంతురావు మాట్లాడుతూ గ్రామంలో 60 మందికి ఉచితంగా పరీక్షించడం జరిగిందని ఇందులో 14 మందికి కంటి సమస్యలు గుర్తించినట్లు ఆయన అన్నారు. కంటి సమస్యలు ఉన్నవారికి బోధన్ రకాస్ పేటలోని లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రికి సిఫార్సు చేయడం జరిగిందని శిబిర నిర్వాహకు డాక్టర్ అజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు గోదావరి, చంద్రిక, పూజ, సురేష్, ఉదయ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోనేరు పున:నిర్మాణానికి విరళం



**చట్టం నవీపేట్ :** నవీపేట్ మండలం నాళేశ్వర్ గ్రామం లోని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న కోనేరు పున:నిర్మాణపనులకు పెరికిడ్ గ్రామానికి చెందిన మునిపల్లి శివ తన వంతు సహాయంగా 21116 రూపాయలను గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు శుక్రవారం విరాళాన్ని అందించారు. అమెరికాలో ఉంటున్న మునిపల్లి శివ కోనేరు పూన:నిర్మాణానికి విరాళాన్ని అందించినందుకు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మగ్గరి హనుమాన్లు మాట్లాడుతూ మునిపల్లి శివ కోనేరు పునర్నిర్మాణానికి విరాళాన్ని అందించినందుకు వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ రాజరాజేశ్వరి దేవి యొక్క ఆశీర్వాదంతో వారి కుటుంబం ఎల్లవేళలా ఆయుర్వేఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో ఉండాలని ఆ భగవంతుని కోరినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్యామ్, రాజు, రాజేందర్, గంగాధర్, ఎర్రన్న, రాములు, సంజీవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధిపేట జిల్లా శాఖ అధ్యక్షుడిగా బైరి శంకర్ ముదిరాజ్

- సన్మానించిన బిజెపి జిల్లా నేత తోడుపునూరి వెంకటేశం



**చట్టం సిద్ధిపేట ప్రతినిధి :** భారతీయ జనతా పార్టీ సిద్ధిపేట జిల్లా శాఖ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన బైరి శంకర్ ముదిరాజ్‌ను స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం బిజెపి జిల్లా నాయకులు తోడుపునూరి వెంకటేశం పలువురు పార్టీ నాయకులుతో కలిసి శుభాకాంక్షలు తెలిపి, పూలదండలు వేసి శాలువాలతో సన్మానించారు. బైరి శంకర్ గారిని సన్మానించిన వారిలో సిద్ధిపేట జిల్లాకు చెందిన పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల జనార్ధన్, బిజెపి సిద్ధిపేట పట్టణ ఉపాధ్యక్షుడు పుల్లయ్య వెంకట్ గౌడ్ (ఏయిర్‌టెల్), రాగారం శ్రీనివాస్, పోతరాజు రాజు, బందారం కనకరాజు, కాసనగొట్టు సంతోష్,ఐర్గం ఉమాపతి, మహేందర్‌రావు, నరహరి, అభిషేక్, పొన్నాలకు చెందిన బర్ల సత్యనారాయణ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## పట్టభద్రులు అంత ఏకమై కాంగ్రెస్ చీకటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి : అర్బన్ ఎమ్మెల్యే



**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఓల్డ్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి గెలిచినాక రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు గాలికి వదిలి రిటైర్డ్ బినిఫిట్స్ కూడా సరిగా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఒకవైపు నిరుద్యోగతతో యువత ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్లకు పరిమితం అవుతుంటే మరో వైపు రిటైర్మెంట్ కాల పరిమితి పెంచుతు ఉద్యోగులపైన భారం పెంచుతుందన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. 317 జీవోతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతుంటే ఉద్యోగుల పక్షాన 317 జీవోకు వ్యతిరేకంగా బిజెపి ఉద్యమం చేపడితే అరెస్టులు, లాఠీ ఛార్జ్ లు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. 6వేల కోట్ల పైచిలుకు ఫీ రీయెంబర్స్‌మెంట్ బకాయిల కారణంగా నేడు పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అనేక హామీలు, గ్యారంటీలు, డిక్లరేషన్లు ఇచ్చి ఒక్కటి కూడా అమలుచేయకుండా యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు, ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు ఏమైపోయాయి అని ప్రశ్నించారు, నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇచ్చాకే పట్టభద్రులను ఓటు అడగాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ చీకటి పాలనకు బుద్ధి చెప్పాలంటే మేధావులు అంత ఏకం కావాలని ప్రశ్నించే గొంతుకులైన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, సెక్రటరీ భోజగౌడ్, ట్రెజరర్ ఆశయ్య, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యంలో మాజీ ఎమ్మెల్యే



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘంలో బొమ్మల్ లక్ష్మణ్ కూతురు, కుమారుని నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి హాజరైన జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమాత్ షిండే పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు బిచ్కుంద మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటరావు దేశాయ్, సొసైటీ చైర్మన్ బాలు, బిచ్కుందలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు శ్రీహరి, శ్రీనివాస్, అశోక్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు .

## ఆచమనం దాని విశిష్టత

**చట్టం :** పూజలు, వ్రతాల్లో "ఆచమనం" అనే మాట చాలా సార్లు వింటాం. వినకపోయినా హిందువు అనే వ్యక్తి ఏదోక సందర్భంగాలో దానిని పాటించే ఉంటారు. కానీ, దానర్థం మాత్రం తెలియదు. అర్చకులు చెప్పినట్లు చేతిలో నీరు పోసుకుని తాగేయడం పరిపాటి. కానీ, అలా ఎందుకు తాగమంటున్నారు. దాని అర్థం ఏమిటి అనే విషయాలు తెలిస్తే ఆశ్చర్యపోవడం మీ వంతు. సాధారణంగా గుడి వెళ్ళినప్పుడో, పూజా సమయంలోనో మనం ఈ ఆచమనాన్ని పాటించి ఉంటాం. సాంప్రదాయబద్ధంగానైతే రోజులో పలుమార్లు పాటిస్తారు. ఉదయం లేచి స్నానం చేసిన తర్వాత, పూజకు ముందు, సంధ్యావందనం చేసే సమయంలో భోజనానికి ముందు, తర్వాత, బయటకు ఎక్కడికైనా వెళ్ళి వచ్చిన తర్వాత ముఖం, కాళ్ళూ చేతులూ కడుక్కున్న తర్వాత ఆచమనం చేయొచ్చు. సంస్కృతంలో "గోకర్ణాకృతి హస్తేన మాషమగ్న జలం పిబేత్" అని వర్ణించారు. అంటే, కుడి అరచేతిని ఆవు చెవి ఆకారంలో ఉంచి, నీటిని పోసి, వాటిని తాగడం అన్న మాట. చేతిలో పోసేనీళ్ళకి కూడా కొలత ఉంటుంది. మూడు ఉద్ధరిణిల నీటిని మాత్రమే పోయాలి. అంటే ఒక మినపగింజ మునిగేంత పరిమాణంలో నీళ్ళు కొలత అంతే ఉండాలి. ఎందుకు చేయాలి? ఏమిటి దాని వలన ప్రయోజనం



అంటే, గతంలో మనం అనేక మార్లు భారతీయత, దాని ప్రభావం అర్థం పరమార్థం గురించి చెప్పుకున్నాం. మన సాంప్రదాయం అంత గొప్పది. భక్తి మాత్రమే కాదు అనువణువునా శాస్త్రీయత, ఆరోగ్య సూత్రం ఇనుమడింపజేస్తాయి. భక్తి, ఆధ్యాత్మికత ఉట్టిపడతాయి. ఆచమనంలో కూడా అదే దాగి ఉంది. మన గొంతు ముందు భాగంలోంచి శబ్దాలు వస్తాయి. దీన్ని స్వరపేటిక అంటాం. దీనిచుట్టూ కార్టిలేజ్ కవచం ఉంటుంది. కనుక కొంత వరకూ రక్షణ లభిస్తుంది. అయినప్పటికీ, ఇది ఎంత అద్భుతమైనదో, అంత సున్నితమైనది. ఏ చిన్న గాయం అయినా స్వరపేటిక దెబ్బతిని మాట పడిపోవచ్చు, ప్రాణమే పోవచ్చు. స్వరపేటిక లోపలి భాగంలో ధ్వని ఉత్పాదక పొరలు ఉంటాయి. ఇవి ఇంగ్లీషు అక్షరం 'V' ఆకారంలో మిళితమై ఉంటాయి. ఈ తంత్రులు సూక్ష్మంగా ఉండి, ఎపెక్స్ ముందుభాగంలో పాతుకుని ఉంటాయి. స్వరపేటిక కవాటాలు పల్చటి మాంసపు పొరతో ముడిపడి ఉంటాయి. స్వరపేటిక మహా సున్నితమైనది. ముక్కు, నోరు, నాలుక, పెదవులు, పళ్ళు, గొంతు నాళాలు, అంగిలి, కొండనాలుక, గొంతు లోపలి భాగం, శ్వాస నాళం, అన్ననాళం, స్వర తంత్రులు, వాటిచుట్టూ ఉన్న ప్రదేశం ఇవన్నీ ఎంతో నాజూకైనవి. వీటికి బలం, వ్యాయం కలిగించి ఉత్తేజ పరచడమే ఆచమనం ప్రక్రియ. సాధారణంగా గొంతులోంచి శబ్దం వెలువడేటప్పుడు అక్కడున్న గాలి బయటికొస్తుంది. ఇలా లోపలి నుండి గాలి బయటకు వస్తున్నప్పుడు అందులో వేగం ఉండకూడదు. శబ్దం సులువుగా, స్పష్టంగా రావాలి. ఆచమనం పద్ధతిలో మెల్లగా తాగడం అలవాటు చేసుకుంటే స్పష్టత అబ్బుతుంది. కేశవాయ స్వాహా" అనడంలో ఆంతర్యమేమిటి అంటే అది గొంతునుండి వెలువడుతుంది. ఇక "నారాయణాయ స్వాహా" అనే మంత్రం నాలుక సాయంతో బయటకు వస్తుంది. చివరిగా "మాధవాయ స్వాహా" అనే మంత్రం పెదాలు మాత్రమే పలుకుతాయి. ఆచమనం ద్వారా గొంతు, నాలుక, పెదాలకు వ్యాయామం లభిస్తుంది. ఇక చాలా మందికి చేతితో ఎందుకు తాగాలి అనే అనుమానం కూడా కలుగవచ్చు. మన చేతుల్లో కొంత విద్యుత్తు ప్రవహిస్తూ ఉంటుంది. చేతిలో నీళ్ళు వేసుకుని తాగడం వల్ల ఆ నీరు విద్యుత్తును పీల్చుకుని నోటి ద్వారా శరీరంలోనికి ప్రవేశిస్తుంది. అక్కడ ఉన్న విద్యుత్తుతో కలిసి శరీరం అంతా సమానత్వం ఉండేలా, సమ ధాతువుగా ఉండేలా చేస్తుంది. ఉద్ధరిణి అంటే కొద్ది కొద్దిగా తాగడం వలన కొద్దిగా విద్యుత్తు పెదాలు మొదలు నాలుక, గొంతు,పెగుల వరకూ ఉన్న సున్నితమైన అవయవాలను ఉత్తేజ పరుస్తాయి.

**కామిడి సతీశ్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా**
**9848445134**

## రామకోటి రామరాజు కృషి, పట్టుదల అభినందనీయం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

- గజ్వేల్ కు చేరుకున్న భద్రాచల గోటి తలంబ్రాలు (వడ్లు)
- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి తలంబ్రాల దీక్షకు స్వీకారం



**చట్టం, సిద్దిపేట (దుబ్బాక) :** భద్రాచల సీతారాముల వారి కళ్యానానికి గోటితో ఒలిచిన తలంబ్రాలు వాడుతారు. వీటికి సంబందించిన వడ్లు శుక్రవారం నాడు భద్రాచలం నుండి 250కిలోల వడ్లు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థకు అందాయి. ఈ సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ మన గజ్వేల్ ప్రాంతానికి ముచ్చటగా మూడోసారి గోటి తలంబ్రాలు (వడ్లు) తీసుకురావడం తెలంగాణ ప్రాంతం నుండి రామకోటి సంస్థకు అవకాశం ఇవ్వడం రామకోటి రామరాజు భక్తికి నిదర్శనం అన్నారు. గత 26 సంవత్సరాల కృషిని భద్రాచల దేవస్థానం గుర్తించడం రామకోటి రామరాజును పలు మార్లు సన్మానించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఆ తర్వాత మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ రామకోటి సేవలు అభినందనీయం అని ప్రజలను భక్తిమార్గం వైపు వెళ్లే విధంగా కృషి చేస్తూ, రామకోటి లిఖింపజేస్తూ, భద్రాచలంలో శ్రీరామనవమి రోజున శ్రీ సీతారామ కళ్యాణంలో ఉపయోగించే గోటి తలంబ్రాలు ఇక్కడి నుంచి పంపే విధంగా కృషి చేస్తున్న రామకోటి రామరాజు అభిందనీయుడు అని అన్నారు, అలాగే రామకోటి స్వప్నం రామకోటి స్థూపం కోసం స్థలం ఇచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కృష్ణాలయం ప్రతినిధులు యెలగందుల రాంచంద్రం, ఉప్పల వెంకటేశం, దూబకుంట మెట్రాములు, అత్తెలి లక్ష్మయ్య, గుంటుకు శ్రీను, సమీర్, నక్క రాములు గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## లేగ దూడలపై చిరుత దాడి...రెండు మృతి



**చట్టం, నవీపేట్:** నవీపేట్ మండలం అబ్బపూర్(ఎ)గ్రామ శివారులో ఎస్సీ కాలనికి చెందిన అయ్యప్ప మూడు ఆవులు, రెండు లేగ దూడలను ఇంటి సమీపంలో ఉన్న పశువుల పాకలో కట్టి ఉంచగా గురువారం రాత్రి లేగ దూడలపై చిరుత దాడి చేసింది. శుక్రవారం ఉదయం యజమాని కొట్టంలోకి వెళ్లి చూడగా రెండు లేగ దూడలు చనిపోయి ఉన్నాయి. గమనించిన యజమాని అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాడు. అక్కడికి చేరుకున్న అటవీశాఖ అధికారులు లేగ దూడలను పరిశీలించగా చిరుత పులి ఆనవాళ్లు గుర్తించారు. అనంతరం అటవీ శాఖ అధికారులు లేగ దూడలను పోస్ట్ మార్టం నిర్వహించగా చిరుత పులి దాడిలో చనిపోయినట్లుగా నిర్ధారణ అయినట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. పోస్ట్ మార్టం నివేదికను ప్రభుత్వానికి చేరవేసి నష్టపరిహారం ఇప్పిస్తామని యజమానికి హామీ ఇచ్చారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులతో మాట్లాడి బోను ఏర్పాటు చేస్తామని అడవి శాఖ అధికారులు పేర్కొన్నారు.

## చంద్రబాబును విమర్శించే హక్కు కేసీఆర్‌కి లేదు : టిడిపి ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్



**చట్టం కోరుట్ల :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తొమ్మిది ఏళ్లు సేవలందించిన నారా చంద్రబాబునాయుడు హైదరాబాద్ నగరానికి ఇంటర్నేషనల్ బిజినెస్ స్కూల్స్, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, మాదాపూర్ లోని హైటెక్ సిటీ, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, అలాగే శివారు ప్రాంతాలలో ఇండస్ట్రియల్ పార్కులు, ఫార్మా కంపెనీలు, ఫార్మా కంపెనీలలో ఎంతమంది ఉద్యోగాలు, ఐటి రంగంలో ఎంతోమందికి ఉపాధి కల్పించి, అలాగే 201920 సంవత్సరాలలో సంభవించిన కరోనా మహమ్మారికి వ్యాక్సిన్ కనిపెట్టిన ఘనత మన హైదరాబాద్ ఫార్మా కంపెనీలకు దక్కిందని ఈ ఘనత నారా చంద్రబాబునాయుడుకి దక్కిందని, ఇటువంటి ప్రజా నాయకుడిని విమర్శించే హక్కు, స్థాయి బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి లేదు. అలాగే కెసిఆర్ కరెంటు చార్జీల గురించి మాట్లాడుతూ మీరు పాలించిన పది సంవత్సరాలలో కరెంటు చార్జీలు పెంచలేదా, పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేల గురించి మీరు మాట్లాడుతున్నారు. అప్పుడు కెసిఆర్ చేసిన ఫిరాయింపు ఎమ్మెల్యేల గురించి పనేంటి అని కెసిఆర్ ని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. కెసిఆర్ మీరు ఇచ్చిన మాటల్ని ఇవాళ మేము ప్రశ్నిస్తూ ఇంటింటికి ఒక ఉద్యోగం ఇస్తా అన్నారు. లేదు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తా అన్నారు. లేదు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానన్నారు. చేశారా లేదు. మరి ఇలాంటి మాటలు మాట్లాడి చంద్రబాబు నాయుడు అట్లాంటి ని విమర్శించడం మీకు తగదని మరొకసారి మీకు గుర్తు చేస్తూ అలాగే బీఆర్ఎస్ లో ఉన్న ప్రతి ఒక్క నాయకుడు ఎవరైతే ఉన్నారో ఆ ప్రతి ఒక్క నాయకుడు అంతా తెలుగుదేశం పార్టీ అనే స్కూల్ నుంచి వచ్చిన వాళ్లే అని గుర్తుపెట్టుకోండి అని, మరొక్కసారి మీకు చేశారు. నిరసన కార్యక్రమంలో కటక మహదేవ్, బాలే మారుతి , రాజు గణేష్, సిద్ధార్థ, నాగులు, పద్మ, శాంతా, వాణి, విజయ, దివ్య, మౌనిక, మంజుల, జ్యోతి తదితర నాయకులు, నాయకురాలు పాల్గొన్నారు.

## అంతక్రియలకు మీకోసం మేము సేవ సంస్థ ఆర్థిక చేయూత



**చట్టం నవీపేట్:** ఎడపల్లి మండలం పోచారం గ్రామానికి చెందిన ఉమాకాంత్ అనారోగ్య కారణంగా మృతి చెందారు. నిరుపేద కుటుంబం కావడంతో గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఇంద్రకరణ్ మీ కోసం మేము సేవా సంస్థకు సమాచారాన్ని అందించారు. వెంటనే స్పందించిన మీకోసం మేము సేవా సంస్థ సభ్యులు అంతక్రియలకు మీకోసం మేము సేవా సంస్థ వ్యవస్థాపకులు రఘుపతి లక్ష్మయ్య8000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. పోచారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల ఇంద్రకరణ్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అంజనీ కుమార్ మీకోసం సేవా సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమస్త సభ్యులు నవీన్, విజయ్, రవి కుమార్, సుదర్శన్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ నాయకులను ఘనంగా సన్మానం

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా మచ్చ కవిత జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సొగ్రాభి రెండవసారి ఆయా పదవుల్లో నియామకమైన సందర్భంగా శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో జరిగిన ఈ సన్మాన కార్యక్రమం అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం లో మహిళా కాంగ్రెస్ పార్టీ పాత్ర మరువలేనిదని అన్నారు. అలాగే రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఇచ్చిన హామీలన్నింటిని కూడా ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ వస్తున్నది. ఈ విషయాన్ని మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు సన్మాన గ్రహీతలు పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మచ్చ కవిత జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు సొగ్రాభి తదితరులు ఉన్నారు.

## ఎల్ఆర్ఎస్ ఉచితం.. కాంగ్రెస్ మాట తప్పింది

- ఎన్నికల ముందు హామీ, అధికారంలోకి రాగానే వెనుకడుగు .. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ఉచిత ఎల్ఆర్ఎస్ వాగ్దానం నెరవేర్చండి
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** -ఎన్నికలకు ముందు ఫ్రీ గా ఎల్ఆర్ఎస్ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే మాట తప్పి, తెలంగాణ ప్రజలను మోసం చేశారని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎల్ఆర్ఎస్ పై రేవంత్ రెడ్డి అప్పుడో మాట ఇప్పుడో మాట మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ప్రజలను మోసం చేసి మార్చి 31లోగా చెల్లిస్తే 25% రాయితీ ఇస్తామని ప్రకటించడం స్పష్టమైన ద్రోహం" అని విమర్శించారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆనాటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను తీవ్రంగా తప్పుబట్టిన నేటి మంత్రులు, అప్పట్లో కేసులు పెట్టేంత వరకు వెళ్లారని గుర్తుచేశారు. అయితే, ఇప్పుడు అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ పూర్తిగా యూటర్న్ తీసుకొని ప్రజలకు ఆర్థిక భారం మోపేలా చూస్తోందని మండిపడ్డారు.రోజువారీ కూలీలు, మధ్య తరగతి ప్రజలు తమ జీవిత పొదుపులను ఉపయోగించి కొన్న చిన్నచిన్న స్థలాలపై ప్రభుత్వ ఆదాయాలు పెంచుకోవడం దారుణమని మండిపడ్డారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలకు తీవ్ర అన్యాయాన్ని కలిగిస్తున్నాయని ప్రభుత్వ వైఖరి పై అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా గతంలో ఇచ్చిన హామీకి కట్టుబడి, ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని, లేదంటే ప్రజల నుంచి గుణపాఠం తప్పదని కార్మిక సంక్షేమ శాఖ రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ హెచ్చరించారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

# కార్పొరేట్ మ్యాన్‌ను కాదు.. కామన్ మ్యాన్‌ను...

- మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండి
- విద్యను వ్యాపారం చేయలేదు సేవ చేస్తున్న
- కార్యకర్తలు కాదని కార్పొరేట్ వ్యక్తులకు పార్టీల టికెట్
- ట్రస్మా బలపరిచిన స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** విద్యను వ్యాపారం చేయలేదని సర్వీస్ చేస్తున్నానని మార్పు కోసం వస్తున్నా ఆశీర్వదించండి పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. శుక్రవారం రోజు సిద్దిపేట ప్రెస్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు దేశంలో పలు రాష్ట్రాలకు చెందిన ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు తన గెలుపు కోసం వివిధ ప్రాంతాల్లో ప్రచారం చేస్తున్నారని తెలిపారు. బిజినెస్ చేసేవారు తన లాభం కోసం చూస్తారు గాని నిస్వార్థంగా సేవ చేయలేరన్నారు పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను కాదని వేలకోట్ల సంపాదించే కార్పోరేట్ వ్యక్తులకు పార్టీ టికెట్లు ఇచ్చి పార్టీలో కార్యకర్తలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు నేడు 40 మంది ఉన్న శాసనమండలిలో ఎలాంటి చర్చ జరుగుతా లేదన్నారు తనను గెలిపిస్తే 6 సంవత్సరాలలో ప్రతి నెల జీతం ఒక్కొక్క మండలానికి ఇచ్చి రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉచితంగా కోచింగ్ ఇచ్చి పట్టభద్రుల అభివృద్ధికి దోహదపడతానని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు వేల కోట్ల రూపాయలతో ఎన్నికలకు వస్తున్నారని పట్టబద్రులు ఆలోచించాలన్నారు. పట్టభద్రులను ఓటు అడిగే నైతిక విలువ లేని వారు కూడా ఈరోజు ఓట్లు అంటూ వస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కయని అన్నారు 272 మండలాలు తిరిగిన వ్యక్తి తానని ప్రతి వారి సమస్యను తెలుసుకున్నానని ముఖ్యంగా జూనియర్ లాయర్లకు స్టైఫండ్ ఇచ్చేలా కృషి చేస్తానని ప్రైవేట్ టీచర్లకు ఐదు లక్షల ఆరోగ్య భీమా ఐదు లక్షల ఇన్సూరెన్స్ వచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రియంబర్స్మెంట్ తీసుకొచ్చి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని ఇప్పుడు రియంబర్స్మెంట్ రాక చాలామంది విద్యార్థులు చదువును కొనసాగించలేక పోతున్నారని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని బెస్ట్ అవైలబుల్ స్కూల్ లకు సంబంధించిన నిధులు గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా త్వరగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ముఖ్యంగా పత్రిక సోదరులకు ఇస్తానన్న హామీలు కూడా తుంగలో తొక్కారని తనను అధిక మెజారిటీతో గెలిపిస్తే పత్రిక విలేకరులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కావచ్చు వాళ్ళ పిల్లల చదువుల్లో రాయితీలను కావచ్చు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ఉన్న డబ్బును కాపాడడానికి ఆస్తులు పెంచుకోవడానికి ఎమ్మెల్సీగా పోటీ చేయడం లేదని సేవ చేయడానికి మీ ముందుకు వచ్చానని ఆశీర్వదించండి అని అన్నారు. ఈ ఎలక్షన్లు ముఖ్యంగా కామన్ మ్యాన్ కు కార్పొరేట్ మ్యానుకు మధ్య జరుగుతుందని అన్నారు. పార్టీలను చూసి గాని కులాలను చూసి గాని ఓట్లు వేయకండి సేవా గుణం ఉన్న వ్యక్తిని నేనని అన్నారు. కొంతమంది వ్యక్తుల వల్ల రాజకీయాలంటేనే డబ్బు అనే అభిప్రాయం ప్రజల్లో నాటుకుపోయిందని దీన్ని మార్చడానికి తాను ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న వందలాది ట్రస్మా సంఘంలోని పాఠశాలలన్నీ తనకు మద్దతు ప్రకటిస్తున్నాయని అన్నారు. గత కరోనా సమయంలో ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు 25 కిలోల బియ్యం రెండు వేల రూపాయల నగదు ప్రభుత్వం నుండి తాను ఇప్పించిన విషయం ప్రైవేటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు మరిచిపోలేదని ఎక్కడికి వెళ్లినా తనకు గుర్తు చేస్తున్నారని చేసిన మేలు గుర్తుంచుకుంటామని చెబుతున్నారని అన్నారు. స్వచ్ఛమైన రాజకీయాలకు ఆరోగ్యకరమైన కోటికి చిరునామాగా నేనున్నానని పట్టభద్రుడు నమ్మకంతో గెలిపించాలని కోరారు. సిద్దిపేటలోని వివిధ పాఠశాలలోని పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు.

## మహా శివరాత్రి కొరకు ముస్తాబవుతున్న సిద్ధుల గుట్ట



**చట్టం ఆర్మూర్:** మహా శివరాత్రి పండగ పర్వదినం సందర్భంగా ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నవనాథ సిద్ధుల గుట్టపై ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మెట్ల మార్గం గుండా శివాలయానికి వెళ్ళే ఉత్తర మార్గం గుండా రేకుల షెడ్డు పరిసర ప్రాంతాలు, శివాలయం, రామాలయం, దుర్గామాత, దత్తాత్రేయ స్వామి, హనుమాన్, అయ్యప్ప స్వామి, ఎల్లమ్మ తల్లి, ఏకశిలా విగ్రహం పరిసర ప్రాంతాలలో, పెద్ద బండ రాళ్ళకు సైతం, చూపరులను కట్టిపడేసే విధంగా సర్వాంగ సుందరంగా రంగు రంగులతో అలంకరించారు. భక్తులకు ఎండ నుంచి కాపాడుటకు భారీ ఎత్తున సీలింగ్ టెంట్ లను ఏర్పాటు చేశారు. పలు చోట్ల భక్తులకు చల్లని త్రాగు నీటి సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. భక్తులందరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు భారీ చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. మహా శివరాత్రి పండగ పర్వదినం సందర్భంగా భక్తులందరూ పెద్ద సంఖ్యలో విచ్చేసి ఆ నవనాథ సిద్దేశ్వర స్వామి ఆశీస్సులు పొందలాని ఆ భగవంతుని కృప కటాక్షాలు అందరికీ ఉండాలని కోరారు.

## నవీపేట్ మండలంలో బిజెపి నేతల విస్తృత ప్రచారం



**చట్టం, నవీపేట్:** పట్టుబద్రుల ఎన్నికలలో భాగంగా నవీపేట్ మండలంలోని నాగేపూర్, యంచ, నందిగం, బినోల గ్రామాలలో బిజెపి, బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కార్పొరేటర్, బోధన్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ మహేశ్వర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సుధాకర్ చారి, నవీపేట్ బిజెపి మండల అధ్యక్షులు ద్యాగ సరీన్, బీజేవైఎం మండల అధ్యక్షులు రాజశేఖర్, పిల్లి శ్రీకాంత్, వెంకటేష్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై అవగాహన సదస్సు



**చట్టం రెంజల్ :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై శుక్రవారం రెవెన్యూ గ్రామం నీల పేపర్ మిల్లులో అవగాహన సదస్సు నిర్వహించారు. హౌసింగ్ ఏఈ నివర్తి మాట్లాడుతూ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణము పొడవు 22 వెడల్పు 18 ప్రకారము నిర్మించాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన 5 లక్షల రూపాయలు నిధులు విడతల వారీగా బేస్ మీట్ లక్ష రూపాయలు, సజ్జ లేవల్ కు 1,25,000, స్లాబ్ కు 1,75,000, పూర్తి నిర్మించిన ఇళ్లకు లక్ష రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో నాణ్యతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఈ గంగాధర్, ఎంపీ ఓ రఫిక్ అహ్మద్, గ్రామపంచాయతీ ఇన్చార్జి కార్యదర్శి భాస్కర్, గ్రామపంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కారుల పోస్ట్ కార్డ్ ఉద్యమం ...



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** ఉద్యమ కారుల పోస్ట్ కార్డ్ ఉద్యమం శుక్రవారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు అందరూ కలిసి ... టఫ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు.. సిద్దిపేట ఉమ్మడి జిల్లా చైర్మన్ పెంటం స్వామి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి "ఉద్యమ కారుల సాక్షేమ బోర్డు ఏర్పాటు, 250 గజాల ఇంటి స్థలం, నెలకి 25000 పెన్షన్ వెను వెంటనే ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలి అని. సిద్దిపేట జిల్లా ఉద్యమ కారులు ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డ్ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బసంగారి వంశీధర్, ఉపాధ్యక్షుడు సయ్యద్ జహీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బాక శ్యామ్ సుందర్, సహాయ కార్యదర్శి బసంగారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహాన్ని సందర్శించిన తహసిల్దార్




**చట్టం రెంజల్ :** రెంజల్ మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశాల మేరకు బిసి బాలికల వసతి గృహాన్ని తాసిల్దార్ శ్రావణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహ పరిసరాలను పరిశీలించి వసతి గృహ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కుండీలలో ఉన్న నీటిని తొలగిస్తూ ఎప్పటికప్పుడు కుండీలను శుభ్రం చేయాలని సూచించారు. దోమల బెడద లేకుండా ముందస్తు జాగ్రత్తలను పాటించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం భోజనశాలను పరిశీలించి నిలువ ఉన్న బియ్యాన్ని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాలలో వంట పాత్రలపై పైకప్పులు ఉండే విధంగా చూడాలని సూచించారు. ఫిర్యాదు పెట్టకు తాళం వేసి తహసిల్దార్ ఆధీనంలో ఉంటుందని తెలిపారు. వసతి గృహంలో మరుగుదొడ్లను, కూరగాయలను పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ గౌతమ్, వసతి గృహ వార్డెన్, వసతి గృహ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## క్షత్రియ సమాజ్ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ మెంబర్ గా నియామకం



**చట్టం ఆర్మూర్:** శ్రీ సోమవంశీయ సహసార్జున క్షత్రియ, పట్కరి, ఖత్రి ప్రాంతీయ సమాజ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ నియామకం శుక్రవారం రోజు చేశారు. ఈ రాష్ట్ర కమిటీలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశ్వనాథ్, రిటైర్డ్ ఐపీఎస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టంక్ విష్ణు, ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లి నుండి తెలంగాణ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ మెంబర్ గా జెస్సు అనిల్ కుమార్, ను యామకం చేశారు. ఈ నియామకానికి సహకరించినటువంటి ఎస్ఎస్కే రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్జాపూర్ శ్రీనివాస్ కి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాందేష్ శ్రీనివాస్ కి, రాష్ట్ర కార్యదర్శులయిన పడాల్ గణేష్, శివ పండిత్ కి, ఎస్ఎస్కే సమాజ్ మామిడిపల్లి అధ్యక్షులు ఖాందేష్ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి అల్జాపూర్ దాత నంద కిషోర్, కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేసిన జెస్సు అనిల్.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు జోరుగా ప్రచారం....



**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలంలో ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి గెలిపే లక్ష్యంగా జోరుగా ప్రచారం కొనసాగింది. బిచ్కుంద మండలంలో మిషన్ కల్లాలి గ్రామంలో ప్రచారం చేయడం జరిగింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటువంటి నరేందర్ రెడ్డి గారిని మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టబద్రుల ఓటర్లను కోరడం జరిగింది. పట్టభద్రులతో ఎలక్షన్ గురించి, అభివృద్ధి చెందుతున్న పథకాల దృష్ట్యా చర్చించడం జరిగింది. పుల్కల్ మాజీ సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి, గుండెకల్లు రాజు పటేల్, పి సి సీ డెలిగేటు విట్టల్ రెడ్డి కాగ్రెస్ మండల అధ్యక్షులు దర్పల్ గంగాధర్ బిచ్కుంద మండల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అనిల్ పటేల్, శంకర్ పటేల్, బాబు పటేల్, రవి పటేల్ మాజీ జెడ్పిటిసి నాగనాథ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**చట్టం, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** మార్చి 5 నుండి ప్రారంభ మయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు, ప్రజా రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలోకి ఎవరు సెల్ఫోన్ తీసుకొని వెళ్లడానికి అనుమతి లేదని గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన రూట్లలో బస్సు సర్వీసులు నడిచేలా చేపట్టాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో ఒక ఏఎన్ఎంను కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు తదితర మౌలిక వసతులు ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లను చేర్చడం ద్వారా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగానే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాల ఏరియాలలో జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన నిఘా ఉండాలని, ఇందుకు గాను కస్టోడియన్ మరియు డిపార్ట్మెంటల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, ఏ ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ, టేకులపల్లి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సులోచన రాణి, కొత్తగూడెం ఇల్లందు పాల్వంచ మున్సిపల్ కమిషనర్లు శేషంజన్ స్వామి, శ్రీకాంత్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనలో అభివృద్ధి చెందుతున్న గ్రామ రహదారులు

- పలు గ్రామ ప్రజల కల, ఫలించింది
- శివ్వంపేట బిజెపి యువజన నాయకులు అశోక్ సాదుల



**చట్టం, మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి, భీమ్లాతాండ, శంకర్ తాండ, పాంబండ, పోతులబోగూడ గ్రామాల మీదుగా సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల కానుకుంట రహదారి వరకు రెండు వరసల రహదారి పనులు చేయాలని పలు గ్రామస్తుల కల, నేడు నిజమైందని, అందుకు కారణం మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని భారతీయ జనతా పార్టీ యువ జన మండల అశోక్ సాదుల తెలియజేశారు. గతంలో ఈ దహరారి ఓకే వరుసతో ఉన్నటువంటి రహదారి ఉండడంతో తరచుగా ప్రమాదాలు జరిగి చాలామంది చనిపోయారని పోతులబోగూడ నుండి నవాబుపేట మీదుగా గుమ్మడిదల కాను కుంట రహదారి వరకు రెండు వరసల రహదారి నిర్మించడంతో ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు రహదారి కోసం ఆయన చాలా సంవత్సరాల నుండి ఉద్యమాలు, పోరాటాలు భిక్షాటన చేయడం జరిగిందని అలాగే రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు , నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని కలిసి ఈ రహదారి గురించి విన్నవించుకోవడం జరిగిందని, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డితో చాలాసార్లు విన్నవించుకున్న పట్టించుకోకపోవడంతో ఫోన్లో మాట్లాడుతూ మాకు రహదారి నిర్మించాలని పలుమార్లు అడిగినందుకు నాపై కేసులు పెట్టించడం జరిగిందని అన్నారు. గతంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ను కలిసి అశోక్ సాదుల ప్రజా సంగ్రామ యాత్రకు గ్రామ ప్రజలను భారీ ఎత్తున తీసుకెళ్లి రోడ్డు సమస్య గురించి వివరించి వినతి పత్రాలను అందజేయడం జరిగింది. వారు వెంటనే స్పందించి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనలో భాగంగా సిఆర్ఎఫ్ సెంట్రల్ రోడ్ ఫండ్స్ లో నుండి ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని, నిధులు మంజూరైన కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ దొరకడం లేదని కాలయాపన చేయడ తో. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్డు పనులు మొదలైన నత్త నడకన సాగుతున్నాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అశోక్ సాదుల కలిసి నిధులు మంజూరైన కూడ పనులు నత్తనడకన సాగుతున్నాయని ఎంపీకి వివరించగా అధికారులతో ఆఫీసర్లతో మాట్లాడి రోడ్డు పనులు వేగవంతం చేపించి పూర్తి చేపించడం జరిగిందని అన్నారు. ఆయన ఇన్నాళ్లు చేసిన కృషికి ఫలితం దక్కిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామస్తుల తరపున దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి మెదక్ ఎంపీ రఘునందన్ రావు ధన్యవాదాలు తెలియచేస్తున్నామని. అలాగే చండీ, భోజ్య తాండ, రెడ్యా తాండ, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్ గ్రామాల మీదుగా రోడ్డు పనులు త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని తెలియజేశారు. అది పూర్తయిన వెంటనే గోమారంలో మన ప్రధాని నరేంద్ర మోడీ కి పెద్ద ఎత్తున పాలాభిషేకం చేస్తామని వారు అన్నారు.

## LOC అందజేత...

**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల కేంద్రానికి చెందిన P. ప్రేమల తీవ్రమైన మోకాలి నొప్పితో బాధపడుతూ చికిత్స కొరకు హైదరబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించగా వైద్య ఖర్చుల కొరకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సంప్రదించగా ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1,25,000 లక్షా ఇరవై అయిదు వెయ్యిల రూపాయల LOC ని అందించడం జరిగింది.




ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ బాధిత వ్యక్తి ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించిన, వి.ఎస్.ఎస్.ఎస్



**చట్టం రామగుండం కమిషనరేట్:** గోదావరిఖని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, 10 డివిజన్ రాంనగర్ లో నివాసం ఉంటున్న తిరుపతి కృష్ణ ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నాడు, ఆ పిల్లలు చదువుకునే పుస్తకాలు తీసుకెళ్లడానికి స్కూల్ బ్యాగ్ లేకపోవడంతో, కృష్ణ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్, సురభి శ్రీధర్ ను సంప్రదించగా, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, మంచిర్యాల జిల్లా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వేముల రమేష్ సహకారంతో ఇద్దరు పిల్లలకు స్కూల్ బ్యాగ్ లను, చిన్నారి సహస్ర చేతుల మీదుగా అందించడం జరిగింది. అనంతరం సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు. గోదావరి ఖని రాం నగర్ ప్రాంతానికి చెందిన తిరుపతి కృష్ణ కొద్ది కాలంగా అనారోగ్యం తో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని, తమ పిల్లలు చదువుకునే పుస్తకాలను తీసుకువెళ్లడానికి స్కూల్ బ్యాగ్ లేకపోవడంతో తమ సంస్థకు తెలపడం జరిగిందని తెలిపారు. తమ సంస్థ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రమేష్ సహకారంతో పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ముందు ముందు ఆ కుటుంబానికి అండగా ఉండడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు ఉల్లంగుల రమేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలుపు కోసం ఇన్చార్జీలు బాధ్యత తీసుకోవాలి



**ధర్పల్లి చట్టం.** బిజెపి అభ్యర్థి పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి గెలుపు కోసం ఇన్చార్జులు బాధ్యత తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు దినేష్ గులాచారి సూచించారు. శుక్రవారం ధర్పల్లి మండల కేంద్రంలోని మండల కార్యకర్తలతో ఆయన విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జిలు హాజరయ్యారు. మండలంలో అభ్యర్థి గెలుపు కోసం ఇన్చార్జిలను నియమించినట్లు అయిన తెలిపారు వారందరూ సమిష్టిక రుచితో అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కా ర్యక్రమంలో మండల అధ్యక్షుడు జిర్ర మహిపాల్ ,కరక గంగారెడ్డి, మురళి గౌడ్ ,బాల్రెడ్డి ,మహేష్ దాసు, తదితరులు పాల్గొన్నారు.

## సిర్నాపల్లి సబ్ స్టేషన్ ప్రారంభించిన డి ఈ రమేష్



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి గ్రామ పరిధిలోని సమ్మర్ యాక్షన్ లో భాగంగా సిర్నాపల్లి సబ్స్టేషన్లో 30 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన రెండు ఎక్స్టెన్షన్, రెండు వీ.సి.బి.ఎస్ పనులను నిజామాబాద్ టెక్నికల్ డి .ఈ రమేష్ శుక్రవారం ప్రారంభించారు. దీంతో పాటు గౌరారం సబ్ స్టేషన్ నుండి సిర్నాపల్లి సబ్స్టేషన్ వరకు 69 లక్షల రూపాయల నిధులతో 33 కెవి లింక్ లైన్ పనులు, నల్లవెల్లి గ్రామంలో ఒక 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ మరియు రెండు 25 కే.వి ట్రాన్స్ఫార్మర్లను కూడా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఇట్టి పనులకు సహకరించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి గారికి మరియు విద్యుత్ శాఖకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిచ్పల్లి డి ఈ ఉత్తం జాడే, ఏ డి ఈ శ్రీనివాస్, ఏఈ జ్ఞానేశ్వర్, వీడిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పై అవగాహన కార్యక్రమం...




**చట్టం, బోథ్ :** బోథ్ మండల కేంద్రంలో గల సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో బాల్య వివాహ ముక్త్ భారత్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పొక్సో చట్టం పై శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ... పిల్లలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను వినియోగించుకోవాలని వారి హక్కులకు ఎటువంటి భంగం కలిగిన ఈ 1098 నెంబర్ కి కాల్ చేసి వాటి సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. అదే విధంగా ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపుమేరకు భారతదేశాన్ని బాల్య వివాహ ముక్తభారత్ గా మార్చాలని, అందరూ చదువు పై శ్రద్ధ చూపి తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీపీయు కౌన్సిలర్ మాట్లాడుతూ చిన్నపిల్లల పెళ్లిళ్ల వల్ల జరిగే అనర్థాల గురించి, పిల్లలలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పిల్లల భవిష్యత్ ప్రణాళిక ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిపియు సోషల్ వర్కర్ రవికాంత్, డిసిపియు ఔట్ రిచ్ వర్కర్ అశ్విని, స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక
CHATTAM NEWS
@ChattamTV
శనివారం
22.02.2025


# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ఓటర్లను ప్రలోభ పెట్టకుండా పకడ్బందీ నిఘా
- డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు
- ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కేమేరా లేదా వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు
- ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ




**చట్టం రామగుండం కమిషనరేట్ :** పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ వేణు తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ..... ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను జిల్లాల్లో పక డ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడుల నిర్వహి స్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్ని కలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మేర సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి క్షేత్రస్థాయి లో ఏర్పాట్లు తనిఖీ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు లేదా నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మేర పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అదేవిధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చే సుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 7.30 మాక్ పోలింగ్ నిర్వహించాలని, సరిగా 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని , ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసె ప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించా లని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సిబ్బందిని నియమించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. ఎన్నికలకు అవసర మైన బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు కరీంనగర్ తో సమన్వయం చేసుకుంటూ అందుబాటులో పె ట్టుకున్నామని అన్నారు . పోలింగ్ ముగిసిన తర్వాత కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య పోలింగ్ సామాగ్రి కరీంనగర్ కు తరలించేందుకు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా, వెబ్ టెస్టింగ్ ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్. డి. సి. శ్రీరాములు, కలెక్టరేట్ సూపరెండెంట్ విజయ్, సంబంధిత అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

## నండిపేట్ మండల కేంద్రంలో పట్టభద్రులతో భేటీ అయిన మహబూబాబాద్ ఎమ్మెల్యే



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపెట్ మండల కేంద్రంలో సాయి బాబా ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజు ఏర్పాటు చేసిన సమావేశంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్, కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి లు హాజరై మాట్లాడుతూ, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్య ర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరుతున్నానన్నారు. ముఖ్యంగా మన నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బలపరిచినటువంటి అభ్యర్థి వారు,ఉపాధ్యాయుడిగా కష్టపడి ఈ స్థాయికి వచ్చేసి ఆల్ఫోర్స్ అనే అనేక విద్యాసంస్థలను స్థాపించి ఈరోజు ప్రజల్లో ఎంతోమంది విద్యార్థులను విద్యావంతులుగా తీర్చినటువంటి ఘనత ఆయనదన్నారు. చాలా సౌమ్యుడు కాబట్టి మొదటి ప్రాధాన్యత ఓటు బ్యాలెట్ బాక్స్ లో రెండవ పేరు వారి పేరు పక్కన ఒకటి నెంబర్ వేసి భారీ మెజార్టీతోటి కాంగ్రెస్ బలపరిచినటువంటి అభ్యర్థి మన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బలపరిచినటువంటి వ్యక్తి వారినీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టభద్రులు అదేవిధంగా చదువుకున్నటువంటి మేధావులు అందరికీ ఒకటే కోరుతా ఉన్న ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం యడది తిరగకముందే 56 వేలు మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి, అదే విధంగా ప్రతి ఒక్క ఉద్యోగికి మొదటి తారీకు నాడే వారికి జీతం వచ్చేటట్టుగా, అదేవిధంగా మొదటి తారీఖు నాడే పెన్షనర్స్ పెన్షన్ వస్తుందని వారు కూడా చెప్పడం నిజంగా కూడా చాలా ఆనందకర విషయం. అందుకే ప్రతి ఒక్క చదువుకున్నటువంటి మేధావంతులు విద్యావంతులు మీరందరూ ఆలోచించి ప్రభుత్వానికి వారధిగా ఉండేటటువంటి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఏకైక ఓటు వారికి వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో నందిపేట మండల అధ్యక్షులు మంద మహిపాల్, ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి బాబా గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పవన్, నిజామాబాద్ మార్కెట్ సభ్యులు ఇంద్రుడు, ఐలాపూర్ సుదర్శన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్, దశ గౌడ్, సీనియర్ నాయకులు వేంకట్రం రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుశిష్యుల బంధం మహోన్నతమైనది...

- ఘనంగా 2009-2010 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...
- రక్త బంధం కన్నా ఆత్మ బంధం చాలా గొప్పది..
- 15 ఏళ్ల తర్వాత ఘనమైన వసంతోత్సవం...



**చట్టం, భీమ్‌గల్ ::** భీమ్‌గల్ మండలంలోని పల్లి కొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 200910 ఎస్. ఎస్.సి బ్యాచ్ విద్యార్థులు దశ గౌడ్ ఫామ్ హౌస్ ని వేదిక చేసుకొని 15 ఏళ్ల తర్వాత కుటుంబ సభ్యులతో సహా ఆత్మీయంగా కలుసుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యా యులకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. తద నంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విద్యను బోధించిన ప్రధానోపాధ్యాయుడు అశోక్, ఉపాధ్యాయులు, ప్రవళిక, ప్రేమలత, దేవానంద్, రవి, శోభ, గీత, మోహన్, సురేందర్, శ్రీనివాస్, గణేష్, గణేష్, శ్రీధర్, అనిల్ కుమార్, ధర్మపురి, మహేందర్, సంజీవ్ మోహన్ లకు ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యుడు అశోక్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.15 సంవత్సరాలు తర్వాత కూడా మమ్మల్ని మర్చిపోకుండా గుర్తుంచు కోవడం సంతోషకరం అని అన్నారు. గురు శిష్య బంధం కుటుంబ బంధం కన్నా మహోన్నమైనది అన్నారు. విద్యార్థులు ప్రణాళికతో ముందుకు సాగి సాహిత్య, సాంస్కృతిక, సాంఘిక, రాజకీయ, జర్నలి స్ట్, సామాజిక సేవ, సకల రంగాలలో సేవ చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగులుగా రాణించి, కష్టాల్లో ఆపద్బాం ధవులుగా నిలవాలని కాంక్షించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలిసి బాల సంస్కృతిలో గుర్తు చేసుకున్నారు. సాయంత్రం వరకు కలిసిమెలిసి డ్యాన్స్ చేస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, సయ్యద్ అత్తరుద్దీన్, తూర్పు బాలకృష్ణ, ప్రశాంత్, సుఖేష్, నరేష్, వికాస్, భాను, వివేకా నంద్, శ్యామ్, వంశీ, కార్తీక్, మధు, సౌమ్య, గంగా లక్ష్మి, అనూష, సింధు, ప్రవళిక, జ్యోతి, ప్రసన్న, అపర్ణ, అమూల్య, సోనీ, సౌందర్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిస అయి ఉరి తో ఆత్మహత్య



**చట్టం రామగుండం కమిషనరేట్:** గోదావరిఖని లోని విఠల్ నగర్ నందు తన ఇంట్లో మధ్యాహ్నం 2 గంటలకు కర్రావుల శ్రీనివాస్ అను అతను మద్యానికి బానిస అయి ఇంట్లో ఎవరు లేనిది చూసి సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయి ఉండడం తో భార్య అయిన కర్రవుల పద్మ (అంగన్వాడి టీచర్) చూసి పోలీసువా రికి ఫిర్యాదు ఇవ్వగా గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ భూమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కుంభమేళ ప్రసాదం స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే



**చట్టం తానూర్** : భైంసా టౌన్ లోని కాంగ్రెస్ పార్టీ కా ర్యాలయంలో మాజీ ఎంపీపీ చంద్రకాంత్ కుంభమేళ ప్రయాగ్రాజ్ వెళ్లి వచ్చిన సందర్భంగా ప్రసాదాన్ని తీసుకొచ్చి ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు భోస్లే నారాయణ్ రావు పటేల్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంద్రే తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను చెల్లించేందుకు 22 నుంచి స్పెషల్ డ్రైవ్



**చట్టం బేగంపేట్** ఆస్తి పన్ను సమస్యల పరిష్కారం కోసం పిటిపి కార్యక్రమాన్ని ఈ నెల 22 నుంచి మార్చి 29 వరకు ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు బేగంపేట్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించనున్న ట్టు బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య గారు తెలిపారు.శుక్రవారం ఆయన సర్కిల్ కార్యాల యంలో మాట్లాడారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఆస్తి పన్ను సమస్యలు, పునఃసమీక్ష అభ్యర్థనలు, ఆస్తిపన్ను సవరణలు, కోర్టు కేసెస్ టాక్స్‌కు సంబంధిం చిన ఏ సమస్య అయినా బేగంపేట జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయానికి వచ్చి తెలపాలని సూచించారు. ప్రాపర్టీ టాక్స్ పరిష్కార కార్యక్రమం ఈనెల 22న, మార్చి 1, 8, 15, 22 , 29 తేదీల్లో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సర్కిల్ ఆఫీస్‌లో తీసుకోబడును అని ఆయన తెలిపారు.

## ధర్పల్లి ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో రాత్రి బస చేసిన ఎంపీడీవో



**ధర్పల్లి చట్టం.** ధర్పల్లి మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్ర వారం రాత్రి మండల అభివృద్ధి అధికారి బాలకృష్ణ వి ద్యార్థులతో కలిసి బస చేశారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలను ఆయన పరిశీలించారు. రాత్రి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలను చేశారు. విద్యార్థులకు పాఠ్యాంశాలపై అవగాహన కల్పించారు .వసతి గృహంలో ఏదైనా అసౌకర్యం కలిగితే తమకు ఫిర్యాదు చేయాలని ,దాని కోసం ప్రత్యేకంగా ఫిర్యాదు పెట్టేను ఏర్పాటు చేశారు. మండల అభివృద్ధి అధికారి విద్యార్థులతో కలిసి బస చేయడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.హాస్టల్ వార్డెన్ దేవేందర్ తదిత రులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ లో పర్యటించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే

- విశ్రాంత ఉద్యోగులతో భేటీ



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ము న్సిపల్ పట్టణ కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనం నందు శుక్రవారం రోజు మహబూబాబా ద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్ విశ్రాంత ఉద్యోగులలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్స్ బిల్లులు విడుదల చేయి స్తామని విశ్రాంత ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఉద్యోగులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించి అసెంబ్లీలో నరేందర్ రెడ్డి గొంతుకగా వినిపించా లని దినికి మీరు గెలిపిస్తారని. కోరుకుంటున్నా అన్నారు. 317 జీవోకు సంబంధించి ప్రధానంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభు త్వానికి ఉద్యోగుల సమస్యలు తెలియజేస్తూ 317 జీవో వల్ల ఇబ్బంది పడుతున్న ఉద్యోగులకు పరి ష్కారం దిశగా ఉద్యోగులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి పరిష్కార దిశగా పని చేస్తాం అని హామీ ఇస్తున్నాను అన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకు నెల మొదటి తేదీన జీతాలు వారి ఖాతాల్లో జమ చేయడానికి గుర్తు చేశారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజా ర్టీతో గెలిపించగలరని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు, నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**విజయ పబ్లిక్ స్కూల్లో ప్రచారం.**

ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రముఖ విద్యా సంస్థ విజయ పబ్లిక్ స్కూల్లో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్లను ఉద్దేశిం చి వారు మాట్లాడుతూ, ఈరోజు ఎమ్మెల్సీ పట్ట భద్రుల ఎలక్షన్ల ప్రచారంలో భాగంగా నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బలపరిచినటువంటి అభ్యర్థి వారు, ఉపాధ్యాయుడిగా కష్టపడి ఈ స్థాయికి వచ్చేసి అనేక విద్యాసంస్థలను స్థాపించి ఆల్ ఫోర్స్ అనే మొత్తం స్కూల్ యాజమాన్యంతో పాటుగా వారు, ఈరోజు ప్రజల్లో ఎంతోమంది విద్యార్థు లను విద్యావంతులుగా తీర్చినటువంటి ఘనత మన నరేందర్ రెడ్డిది అన్నారు. చాలా సౌమ్యుడు కాబట్టి మొదటి ప్రాధాన్యత ఓటు బ్యాలెట్ బాక్స్ లో రెండవ పేరు వారి పేరు పక్కన ఒకటి నెంబర్ వేసి భారీ మెజార్టీతోటి కాంగ్రెస్ బలపరిచినటువంటి అభ్యర్థి, మన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బలపరిచినటువంటి వ్యక్తి వారినీ భారీ మెజా ర్టీతో గెలిపించాలని కోరారు. పట్టభద్రులు అదేవి ధంగా చదువుకున్నటువంటి మేధావులు అందరికీ ఒకటే కోరుతా ఉన్న ఎందుకంటే కాంగ్రెస్ ప్రభు త్వం యడది తిరగకముందే 56 వేలు మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి, అదే విధంగా ప్రతి ఒక్క ఉద్యోగికి మొదటి తారీకు నాడే వారికి జీతం వచ్చేటట్టుగా, అదేవిధంగా మొదటి తారీఖు నాడే పెన్షనర్స్ పెన్షన్ వస్తుందని వారు కూడా చెప్పడం నిజంగా కూడా చాలా ఆనందకర విషయం అన్నారు. అందుకే ప్రతి ఒక్క చదువుకున్నటువం టి మేధావంతులు విద్యావంతులు మీరందరూ ఆలోచించి ప్రభుత్వానికి వారధిగా ఉండేట టువంటి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఏకైక ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాం అన్నారు.

## ఘనంగా న్యూట్రిషన్ ఫుడ్ ఫెయిర్

- స్టాప్ హార్ట్ ఎటాక్ - సేవ్ హార్ట్ బీట్ అనే శీర్షిక అభినందనీయం. మెడికల్ ఆఫీసర్ డా.ఫాతిమా ఫిర్దౌస్.




**చట్టం ఆర్మూర్**: ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రం లోని సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రోజు ఘనంగా న్యూట్రిషన్ ఫుడ్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెడికల్ ఆఫీసర్ డా.ఫాతిమా ఫిర్దౌస్ హాజరయ్యారు. ఆమె మాట్లాడు తూ విద్యార్థులు ఇలాంటి అవగాహన కార్యక్రమాల ను నిర్వహించడం అభినందనీయం అన్నారు. స్టాప్ హార్ట్ ఎటాక్ సేవ్ హార్ట్ బీట్ అనే శీర్షిక అభినందనీ యం అన్నారు.విద్యార్థులు ప్రజల భవిష్యత్తు బావి తరానికి అయ్యుషను అందించే ఆరోగ్య కరమైన ఆహార పదార్థాలను వినియోగించుకునే విధానంపై చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయం అన్నారు. ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్ లు, సిరి ధాన్యాలలో లో కొలస్ట్రాల్, డైరీ ప్రొడక్ట్ల మీద అత్యాధునికంగా ప్ర స్తుత సమాజంలో ప్రజలమీద వాటి ప్రభావం పైన ఈ కార్యక్రమాన్ని బి .యస్సీ, న్యూట్రిషన్ విభాగం విద్యార్థులు వాటి పైన వివిధ రకాల పరిశోధనాత్మ కమైనటువంటి తిండి పదార్థాలను తయారు చేసి వాటిని ప్రదర్శించారు. అనంతరం వారు ప్రోటీన్, కార్బోహైడ్రేట్, సిరి ధాన్యాలు, లో కొలస్ట్రాల్, డైరీ ప్రొ డక్ట్ కుటుంబంగా విభజించుకొని వాటినీ తీస్కోగా కలిగే లాభాలను నష్టాలను వాటి యొక్క వాడకా న్ని, విశిష్టతను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. ఫాతిమా ఫార్దోస్ కి తెలియజేశారు. అనంతరం వారు వాటి పైన భవిష్యత్తులో అనేక కార్యక్రమాలను నిర్వహించుకుందం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శాంత, హెల్త్ అసిస్టెంట్ ఆనంద్, ఆర్మూర్ కోర్టు న్యాయవాదు లు శ్యామ్ యాదవ్, చైతన్య, రాజేందర్, కళాశాల కరస్పాండెంట్ నవీన్ యాదవ్, అధ్యాపక బృందం రాకేష్ గౌడ్, సుమలత, నవనీత, అర్చన, రజినీకాం త్, నికిత, పూజిత, విద్యార్థులు శ్రావణి, వాసవి, వర్షా, సౌమ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## 4 నియోజకవర్గాల పచ్చిస్ ప్రభారిల సమ్మేళనం



**చట్టం కోరుట్ల :** పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్ లో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల పెద్దపెల్లి, మంథని, రామగుండం, ధర్మ పురి నియోజకవర్గాల పచ్చిస్ ప్రభారీల సమ్మేళన కార్యక్రమంలో బీజేపీ హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంక టరమణ రెడ్డి, బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామ కృష్ణ రెడ్డి,ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే రాంచందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి చిన్నమైల్ అం జిరెడ్డి లతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. కోరుట్ల నియోజకవర్గ నాయకులు పెద్దపల్లి జిల్లా ఎమ్మెల్సీ ఇంచార్జ్ సురభి నవీన్ కుమార్ తోపాటు బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షు లు సంజీవరెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్షులు, బీజేపీ సీనియర్ నాయకులు, వివిధ హోదాల పాదాధికా రులు, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను గౌరవించడం పిల్లల బాధ్యత




**చట్టం ఆర్మూర్:** తల్లిదండ్రులను గౌరవించడం పిల్లల బాధ్యత అన్నారు శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ము త్తుస్వామి. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం రోజు ఫ్యామిలీ బ్లూమ్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ, ఆధునిక కాలంలో పిల్లలకు మమత, అనురాగాలు బంధు, బాంధవ్యాలు అనేవి తెలియకుండా పోతున్నాయన్నారు. అంతేకా కుండా నేటి సమాజంలో పిల్లలకు తల్లిదండ్రులకు, పెద్దవారికి ఇచ్చే గౌరవం విలువలు అనేవి నశించిపో తున్న తరుణంలో విద్యార్థులకు తమ తల్లిదండ్రుల యొక్క విలువలను తెలియపరిచేలా ఫ్యామిలీ బ్లూమ్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పిల్లలకు తల్లి దండ్రులకు మధ్య ఉండే సంబంధ బాంధవ్యాలను బలపరిచేలా చేయడమే లక్ష్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత వాWరి తల్లిదండ్రులకు పాదాభిషేకం చేయించి ఆశీర్వాదాలు అందిస్తూ తల్లిదండ్రుల యొక్క విలువలను తెలియపరచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ కోఆర్డినేటర్ ప్రసన్న, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ శ్రీవిద్య, డీన్ రాకేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ రాజేశ్వర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాకే పాలమూరుకు న్యాయం.

## షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ వాఖ్య

**హాజరైన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**




**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి**:తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాతే పాలమూరు ప్రాంతానికి న్యాయం జరిగిందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి తదితరులతో కలిసి మాట్లాడిన ఆయన, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో పాలమూరు ప్రాం తానికి జరిగిన అన్యాయాన్ని ప్రస్తావించారు.

**కృష్ణా జలాలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం**

మాజీ మంత్రి హరీష్ రావు కృష్ణా జలాల అంశంపై ప్రశ్నించినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించలేదని విమర్శించారు.గతంలో ఆంధ్రా పాలకులతో కలిసి తెలంగాణ కాంగ్రెస్ నేతలు పాలమూరు ప్రాంతాన్ని వెనక్కి నెట్టారని, కాంగ్రెస్ హయాంలో రాజోలి బండ నీటిని వేరే ప్రాంతానికి మళ్లించారని ఆరోపించారు.

**ప్రాజెక్టులపై అవాస్తవ ప్రచారాలు**

మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కేసీఆర్ హయాంలో మంత్రిగా ఉన్నప్పుడు పాలమూరు ప్రాజెక్టుల గురించి గొప్పగా మాట్లాడారని, కానీ ఇప్పుడు రాజకీయ కారణాలతో కేసీఆర్‌పై విమర్శలు చేయడం సరికాదని పేర్కొన్నారు.

**మమ్మల్ని విమర్శించడమే కాదు – కృష్ణా నీళ్ల సాధనపై కృషి చేయాలి**

కాంగ్రెస్ నేతలు పాలమూరు ప్రాంత ప్రజలకు నిజమైన న్యాయం చేయాలంటే, రాజకీయ ఆరోపణలు చేయడం మానుకుని, కృష్ణా నీళ్ల సాధనపై కృషి చేయాలని వై. అంజయ్య యాదవ్ హితవు పలికారు.

## రక్తదానంతో ఆదర్శంగా జమీల్ హైమద్..

**28వ సారి రక్తదానం చేయడం అభినందనీయం..**



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి)** కామారెడ్డి జిల్లా కేం ద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న శిల్ప (24) కి బి పాజిటివ్ రక్తం అవసరం కావాలని వారి కుటుంబ సభ్యులు సంప్ర దించడంతో వారికి కావలసిన రక్తాన్ని కామారెడ్డి రక్తదాతన సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ 28 వ సారి ప్రభుత్వ వైద్యశాల లోని రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి సమాజంలో కొందరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు సంఘాల ముసుగులో పాఠశాలలకు వెళ్లకుండా,రియల్ ఎస్టేట్ వ్యాపారాలు,ప్రైవేటు కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తూ సమాజంలో చెడ్డ పేరు తీసుకువస్తుంటే,జమీల్ హైమద్ మాత్రం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉండి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడమే కాకుండా,తలసేమియా చిన్నారులకు మెగా రక్తదాన శిబిరాలను విజయ వంతం చేస్తూ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకొని ఉపాధ్యాయ లోకానికే ఆదర్శంగా నిలిచాడని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాదిక్ అలీ,సంతోష్,టెక్నీషియన్ అమర్ లు పాల్గొనడం జరిగింది.

## ఫేర్వెల్ పార్టీలో కే.విజయభాస్కర్ రెడ్డి



**చట్టం జుక్కల్ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళా శాలలో ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కే విజయ్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కాలేజ్ ప్రిన్సిపాల్ శాలువాతో సన్మానం చేశారు.

## భక్తజన సంద్రమైన శ్రీశైలం.. వేలాదిగా తరలి వస్తున్న శివ స్వాములు



**చట్టం ;** శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఉభయ తెలుగు రాష్ట్రాల భక్తులే కాకుండా ఉత్తర దక్షిణాది రాష్ట్రాల నుండి కుడా వేలాదిగా తరలి వస్తున్నారు. తెల్లవారు జాము నుండి స్వామి అమ్మవార్ల దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉండి అలంకార దర్శనాలుచేసుకుంటున్నారని ఆలయ అధికారులు తెలిపారు.అలాగే ముడుపులు చెల్లించేందుకు వస్తున్న శివస్వాములకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి మాల విరమణ ఇరుముడి సమర్పణలు చేయిస్తున్నారు. శివదీక్షా శిబిరాల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రాల్లో కూడా అర్చకులు దీక్షా విరమణ చేయిస్తున్నారు.యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన వసతులను దుర్వినియోగ పరచకుండా ప్రతి ఒక్కరూ వినియోగించు కునేలా ఉంచాలని ఈఓ శ్రీనివాసరావు భక్తులను కోరారు.బ్రహ్మోత్సవాలలో బాగంగా క్షేత్ర ప్రధాన ప్రాంతాలతోపాటు పాతాళగంగ వద్ద పుణ్యస్నానాల కోసం ఏర్పాటు చేసిన జల్లు స్నాన ఘట్టాలను, పార్కింగ్, ఉద్యానవనాలను ఈఓశ్రీనివాసరావు పరిశీలించారు. కృష్ణానదిలో పుణ్యస్నానాలు నిలిపి వేసినా, యాత్రికుల శ్రేయస్సు దృష్ట్యా నది ఒడ్డున ప్రత్యేక శిక్షణ పొందిన గజీతగాళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అన్నదాన భవనంలో దేవస్థానం నిర్వహించే అల్పాహార, భోజన సదుపాయాలను ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని ఈఓ శ్రీనివాసరావు కోరారు.

## బొల్లారం క్రాస్ రోడ్డు వద్ద మహిళ కిడ్నాప్.. అత్యాచారం!



**చట్టం మియాపూర్:** హైదరాబాద్‌లోని మియాపూర్‌లో దారుణం జరిగింది. బొల్లారం క్రాస్ రోడ్డులోని బస్టాప్ దగ్గర నిలబడి ఉన్న మతిస్థిమితం లేని మహిళ(38)ను ఇద్దరు వ్యక్తులు బైక్‌పై తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు.బైక్‌పై మహిళను తీసుకెళ్లడం గమనించిన ఆటో డ్రైవర్ చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో రంగంలోకి దిగిన మియాపూర్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సీసీ కెమెరాలను పరిశీలించారు. ఇద్దరు వ్యక్తులు స్కూటీపై మహిళను బలవంతంగా తీసుకెళ్తున్న దృశ్యాలు అందులో రికార్డయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు. మహిళ ఆచూకీ కోసం వెతికారు. ఈ క్రమంలో బొల్లారం రోడ్డులో తిరుగుతున్న మహిళను పోలీసులు గుర్తించారు.బాధితురాలిని పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించడగా.. ఆ మహిళకు మతిస్థిమితం లేదని తెలిసింది. దీంతో ఇద్దరు దుండగులు మహిళను ఎక్కడికి తీసుకెళ్లారు? ఆమెపై అత్యాచారం చేశారా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఇద్దరు నిందితులను మియాపూర్ పోలీసులు అరెస్టు చేసి విచారిస్తున్నట్లు సమాచారం.

## నేడు కామారెడ్డికి మంత్రి బండి సంజయ్ రాక...



**(చట్టం కామారెడ్డి ప్రతి నిధి )** కేంద్ర మంత్రి బండి సంజయ్ శనివారం కామారెడ్డికి రానున్నారు. లింగాపూర్ స్టేజి వద్ద గల బృందావన్ గార్డెన్లో సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డితో పాటు బీజేపీ నాయకులు పాల్గొంటారు.

## బీజేపీ అభ్యర్థులనుభారీ మెజారిటీతో గెలిపించాలి : ఎంపీ గోడం నగేష్



**చట్టం తానూర్ :** ఉపాధ్యాయ పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు మల్క కొమురయ్య, అంజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ కోరారు.శుక్రవారం తానూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ తో కలిసి పాల్గొని మాట్లాడారు... అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడానికి కోసం ఆచరణ సాధ్యం కానీ,అమలు చేయలేని హామీలతో అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, పట్టభద్రులు ఆలోచించి బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల తరపున శాసనమండలిలో ప్రశ్నించే గొంతుగా నిలుస్తారని ఫిబ్రవరి 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, హరినాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపల్లి గంగాధర్, గ్రాడ్యుయేషన్ తాలూకా ఇంచార్జ్ హారినాయక్, ముధోల్ అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మణ్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, సీనియర్ నాయకులు శివాజీ పటేల్, మారుతి, ఎల్లప్ప, సోమనాథ్, బాలాజీ, గంగాధర్, బోడ్కే నారాయణ్, నరేష్, దేవిదాస్ పటేల్, రమేష్ పటేల్, నాగేందర్ పటేల్, ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు..



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్, వార్డు నంబర్ 12, రామారెడ్డి బైపాస్ ప్రాంతాల్లో కలెక్టర్ శుక్రవారం పర్యటించి మున్సిపల్ అధికారులకు పలు ఆదేశాలు జారీచేశారు. ప్రతి ఇంటి నుంచి రోజూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త బుట్టల్లో వేసేలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా వార్డు అధికారులు, మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. దుకాణ సముదాయల్లోని చెత్తను ప్రతీరోజూ సేకరించాలని, రోడ్లకు ఇరువైపులా ఉన్న నాలాల్లోని చెత్తను తొలగించాలని అన్నారు. పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈ ఈ వేణుగోపాల్, ఏఈఈ శంకర్, శానిటరీ ఇన్ స్పెక్టర్ తదితరులు ఉన్నారు.

## ఓట్ల కోసం ముదిరాజులని వాడుకున్న రేవంత్ రెడ్డి!

- **గద్దెనెక్కి ముదిరాజులకు మొండి చేయి చూపెట్టిన ముఖ్యమంత్రి**
- **జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్**
- **ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** ముదిరాజులను రేవంత్ రెడ్డి నమ్మించి మోసం చేశాడని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం నాడు చిన్న కోడూరులో ప్రెస్ నోట్ విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముదిరాజులను బిసి డి నుండి ఏలోకి మారుస్తానని ముదిరాజ్ కార్పొరేషన్ ద్వారా యువకులను ఆదుకుంటానని గత ప్రభుత్వం కంటే మిక్కిలి చేప పిల్లలు పంపిణీ చేస్తానని రేవంత్ రెడ్డి నమ్మబలికి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి నేటికీ 14 నెలలు గడిచిపోతుందని ఇప్పటివరకు ముదిరాజుల గురించి ఆలోచించిన పాపను పోలేదని మత్స్య శాఖ ద్వారా ఉచితంగా చెరువులలో చేప పిల్లలు పోయాల్సి ఉండగా ఏ ఒక్క చెరువులో కూడా చేప పిల్లల పోయలేదని చేప పిల్ల ద్వారా మత్స్యకారులు నష్టపోయారని ఇచ్చిన మాట నిలబెట్టుకోక ముదిరాజులు రేవంత్ రెడ్డి మాటలకు మోసపోయి నిండా మునిగారని వారు అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడని రేవంత్ రెడ్డి సర్కార్ పైన యుద్ధం ప్రకటిస్తామని అతి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ఉచితంగా చేప పిల్లలను పంపించేసి ముదిరాజ్ మత్స్యకారులను ఆదుకున్నాడని కొంత గొప్ప ముదిరాజులు మధ్య వృత్తిలో చేపలు పట్టుకొని బాగుపడ్డారంటే అది కెసిఆర్ హాయంలోనని జంగిటి అన్నారు.

# మహిళా సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట

- **మహిళల అభివృద్ధికి కొత్త దిశ – స్వయం సహాయక సంఘాలకు భారీ ప్రోత్సాహం**
- **కోటిమందిని లక్షాధికారులుగా మార్చేందుకు ప్రభుత్వం సిద్ధం.!**
- **"పట్టణం-పల్లె తేడా లేకుండా మహిళా సాధికారతపై దృష్టి"**
- **తెలంగాణ మహిళలకు ఆర్థిక స్వావలంబన – ప్రభుత్వం భారీ చర్యలు**
- **నారాయణపేట సభలో రేవంత్ రెడ్డి వెల్లడి**

**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నారాయణపేటలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. తన ప్రభుత్వంలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఉందని ఉద్ఘాటిస్తూ దేశంలోనే తొలిసారిగా ఈ తరహా కార్యక్రమం చేపట్టడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మహిళలు ఆత్మగౌరవంతో జీవించగలరని నమ్ముతున్న ఆయన, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా స్వయం సహాయక సంఘాల పునరుద్ధరణ గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీకే అరుణ, స్థానిక ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, మంత్రులు సీతక్క, శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ కార్పొరేషన్ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేశారు. తెలంగాణలో కోటి మంది మహిళలను లక్షాధికారులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, మొత్తం 67 లక్షల మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆర్టీసీ బస్సులను సొంతం చేసుకోవడం, 1000 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటు వంటి మహిళలకు ఉన్న అవకాశాలను ఆయన హైలైట్ చేశారు. శిల్పారామంలో మహిళా స్వయం సహాయక ఉత్పత్తుల మార్కెటింగ్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. త్వరలో మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రతి సంవత్సరం రెండు చీరలను బహుమతిగా అందజేయనున్నారు. పట్టణ, పల్లె అనే తేడా లేకుండా తెలంగాణలోని మహిళలంతా ఐక్యంగా ఉన్నారని, మహిళా అభివృద్ధికి కేంద్రం నిధులు తీసుకురావడానికి సహకరించాలని డీకే అరుణ వంటి ఎంపీలను ముఖ్యమంత్రి కోరారు.



మహిళల పురోగతికి రాష్ట్ర మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు మరియు పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు, వాటి నిర్వహణకు రాష్ట్ర నిధులు వాగ్దానం చేశారు.తెలంగాణ మహిళలంతా ఐక్యంగా అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని, వారి పురోగతికి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలి



- **హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**చట్టం/హనుమకొండ :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్స్ హాలులో వచ్చేనెల (మార్చి) 5వ తేదీ నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ, పాఠశాల విద్య, పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, పోస్టల్, ఆర్టీసీ, ఎన్పీడీసీఎల్, తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్న వివిధ అంశాలను కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ మార్చ్ 5వ తేదీ నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ఎక్కడా కూడా ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షల నిర్వహణకు మొత్తం 55 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 39980 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను రాయనున్నారని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సంబంధిత తేదీలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటాయన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, తగిన పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. పరీక్ష ప్రశ్న పత్రాలు పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లడం, పరీక్ష అనంతరం జవాబు పత్రాలను పోస్ట్ ఆఫీస్ కు తీసుకెళ్లడం వరకు పరీక్ష అధికారులు పోలీస్ భద్రత మధ్యనే చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలు ఉన్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వారికి వైద్యసేవలను అందించే విధంగా ఏఎన్ఎంలు, ఆశాలు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష తేదీలలో విద్యార్థులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ అధికారులు తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల తేదీలలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ఆ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఈవో వాసంతి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఏసీపీ దేవేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వేరోస్ ఆత్మీయ పలకరింపు...



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** స్వేరో నెట్వర్క్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొర్ర సురేష్ కుమార్ స్వేరో తల్లి బొర్ర బుచ్చమ్మ తేదీ :16022025 రోజున పరమపదించినారు. వారి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులకు భరోసానివ్వడానికి శుక్రవారం రోజున స్వేరోస్ నెట్వర్క్ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్వేరోస్ ఆత్మీయ పలకరింపు (పండ్లతో పలకరింపు చల్లతో కడుపు చల్ల) అనే కార్యక్రమం వారి స్వగ్రామం ముత్తన్నపేట్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నెట్వర్క్ కో కన్వీనర్ గడప రాజు ఉపాధ్యక్షురాలు అమ్మ ఒడి సుభద్ర శ్యామల మారుతి సిద్దిపేట జిల్లా పి పి ఎల్ నాయకులు మెట్ల శంకర్ మంద జనార్ధన్ గాజుల బాబు నర్సిముల దశరథం స్వేరో నాయకులు బోనగిరి ప్రభాకర్ చిలుముల మోహన్ విజనేష్ ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు వడ్లురి పRరాములు మంకలి రాజు పాల్గొన్నరు ..ఉప్పులేటి బాబు స్వేరో అధ్యక్షులు స్వేరోస్ నెట్వర్క్ సిద్దిపేట జిల్లా...

## జమ్ముకశ్మీర్‌పై ఎర్డోగన్ వ్యాఖ్యలు.. భారత్ తీవ్ర అభ్యంతరం

**చట్టం న్యూస్:**జమ్మూకశ్మీర్‌పై తుర్కియే అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ చేసిన వ్యాఖ్యలు భారత్‌కు ఆగ్రహం తెప్పించాయి. ఆయన వ్యాఖ్యలపై భారత్ తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఎర్డోగాన్ వ్యాఖ్యలు అనుచితమని, ఏమాత్రం ఆమోదయోగ్యం కావని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌దీప్ జైశ్వాల్ అన్నారు.జైశ్వాల్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎర్డోగాన్ వ్యాఖ్యలపై తుర్కియే అంబాసిడర్ దగ్గర భారత్ అభ్యంతరం తెలిపిందని చెప్పారు. భారతదేశ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారానికి సంబంధించి ఎర్డోగాన్ వ్యాఖ్యలు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, భారత్‌కు వ్యతిరేకంగా చొరబాట్లు, సరిహద్దు ఉగ్రవాదాన్ని పాక్ ప్రేరేపిస్తోందని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాద విధానమే జమ్మూకశ్మీర్‌కు అసలైన ముప్పని అన్నారు. పాకిస్థాన్‌లో రెండు పర్యటించిన ఎర్డోగోన్ కశ్మీర్ అంశంపై మాట్లాడారు. కశ్మీర్ సమస్యను ఇండియా, పాకిస్థాన్ చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, కశ్మీర్ ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ఐక్యరాజ్య సమితి తీర్మానానికి అనుగుణంగా ఉభయదేశాలు చర్చించుకోవాలని చెప్పారు. కశ్మీర్ సోదరులకు తాము సంఘీభావం తెలుపుతున్నట్టు ఆయన ప్రకటించారు. కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లఢఖ్‌లు భారతదేశంలో అంతర్భాగమని భారత్ పదేపదే స్పష్టంచేస్తోంది. కేంద్రం జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370 అధికరణను 2019 ఆగస్టు 5న రద్దు చేసి, రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది.



## బాధిత కుటుంబానికి పరామర్శ..



**చట్టం/పరకాల** పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం రోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. సిరంగి సంతోష్ కుమార్ వారి కుటుంబ సభ్యులు పరమర్శించారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల బిజెపి అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, పట్టణఅధ్యక్షులు గాజుల నిరంజన్, బీజేపీ నాయకులు తండ కుమారస్వామి, ఎదునూరి లింగయ్య, చిర్ర చక్రపాణి, మల్లారెడ్డి, జన్ను లింగయ్య, సాయి కుమార్, ప్రమోద్ కుమార్, కొమురయ్య, తడుక సురేష్, విజయ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



**చట్టం/పరకాల** మండల పరిధిలోని నాగారం, లక్ష్మీపురం, పైడిపల్లి గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు చేయబడిన పౌల్ట్రీ షెడ్, క్యాటిల్ షెడ్ నర్సరీ పనులను ఏపీఓ ఇందిర, ఈసీ రజనీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు, సుమలతలతో పరిశీలించారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ ఈ నెల చివరి వరకు పనులు పూర్తి చేసినట్లైతే మార్చి నెలలో చెల్లింపు చేయడం జరుగుతుందని లబ్దిదారులకు సూచించారు. కమీషనర్ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో కనీసం 50 మంది కూలీలు పనికి వచ్చేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. మండలంలో అజోల్లా, నాడెప్ కంపోస్టు, పశువుల షెడ్ లు,పండ్ల తోటల పెంపకం, ఫాం పాండ్స్, భూమి అభివృద్ధి పనులు ప్రజా ఇంకుడు గుంతలు, పొలం బాట లాంటి వ్యక్తిగత పనులు చేసే విధంగా ప్రచారం చేయాలని పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు సంబందిత లబ్దిదారులు, పంచాయతీ కార్యదర్శులు రిజ్వానా, దినేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు కోమల, చిరంజీవి పాల్గొన్నారు.

## నవీపేట్ కు చేరిన రైతు నిరసన యాత్ర



**చట్టం, నవీపేట్ :** వ్యవసాయ మార్కెట్లను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ఉద్దేశించిన జాతీయ విధాన కార్యాచరణ (ఎన్‌పిఎఫ్ఎఎం)ను తిరస్కరిస్తూ రాష్ట్ర అసెంబ్లీల్లో తీర్మానం ఆమోదించాలని ముఖ్యమంత్రులను తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నవీపేట్ కు వచ్చిన రైతు నిరసన యాత్రలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగ్ విధాన ఫ్రేమ్‌వర్క్‌పై స్పష్టమైన వైఖరి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చారిత్రాత్మక రైతు ఉద్యమం తరువాత కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్న మూడు నల్ల చట్టాలను కొత్త వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదాతో ఇప్పుడు తీసుకొస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర అసెంబ్లీలో ఈ విధానానికి వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించి ప్రధానమంత్రికి సమర్పించాలని కొరారు. ఈ విధానానికి వ్యతిరేకంగా పార్లమెంటు సభ్యులందరికి వినతిపత్రాలు, కార్యాలయాల వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.భూమన్న, జిల్లా నాయకులు శ్రీనివాస్, మండల కార్యదర్శి దేవేందర్ సింగ్, గోగోల ఎర్ర సాయిలు, ఇడగొట్టి సాయిలు, గంగారాం, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి మహిళా బలవన్మరణం



**చట్టం, నవీపేట్:** నవీపేట్ మండలం సిరాన్ పల్లి వడ్డెర కాలనీకి చెందిన ఇత్తరి మల్లమ్మ(సావిత్రి)(40) అనే మహిళ బావిలో పడి బలవాన్మరణంకి పార్పడినట్లు నవీపేట్ ఎస్సై వినయ్ శుక్రవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిరాన్ పల్లి వడ్డెర కాలానికి చెందిన మల్లమ్మ గత రెండు సంవత్సరాలుగా మతిస్థిమితం బాగోలేక ఈనెల 15వ తేదీన కూతురు మరియు భర్తతో గొడవపడి ఇంట్లో చెప్పకుండా వెళ్ళిపోయింది. మృతురాలి భర్త గంగాధర్ చుట్టుపక్కల,బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభించలేదు. శుక్రవారం సాయంత్రం వడ్డెర కాలనీ పక్కన ఉన్న వ్యవసాయ పాడుబడ్డ బావిలో ఓ స్త్రీ శవం ఉన్నట్లు తాళ్లని అన్వేష్ మృతురాలి భర్త గంగాధర్ కు చెప్పగా అక్కడికి చేరుకున్న గంగాధర్ తన భార్యనే అని గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతురాలికి 1కొడుకు,1కూతురు భర్త గంగాధర్ ఉన్నారు. మృతురాలి భర్త గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఇంటింటా కాంగ్రెస్ నాయకులు ప్రచారం



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల పరిధిలోని చింతకుంట తిమ్మాపూర్ గ్రామంలో MLC టీచర్స్ పట్టాబద్రుల ఎన్నికల ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నరేందర్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు, ఇందులో భాగంగా పుట్టబద్రుల ఓటర్ ఇంటి దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వెయ్యమని అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉమ్మడి మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్తిమీరకర్ లక్ష్మణ్, ఉమ్మడి మండలాల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పిట్ల శ్రీరాములు, తోట రాజు, సీనియర్ నాయకుల హరి నారాయణ, చింతకుంట మాజీ సర్పంచ్ విమల లింగయ్య, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ సున్నం భూమయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగసాయగౌడ్, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పట్టభద్రులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలకు వాస్తవాలు తెలుసు..



**చట్టం :** పాలమూరు రంగారెడ్డిని ఎందుకు పక్కన పెట్టారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణకు నదీ జలాలలో సాగునీటి వాటాపై వనపర్తిలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని సింగిరెడ్డి దుయ్యబట్టారు. రూ.34 వేల కోట్లతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను నిర్మించామని తెలిపారు. గతంలో కాంగ్రెస్ తలపెట్టిన భీమా, కోయిల్ సాగర్, కల్వకుర్తి, నెట్టెంపాడు ప్రాజెక్టులను తలదన్నే ప్రాజెక్టులను చేపట్టామని గుర్తు చేశారు. ఆరు దశాబ్దాలలో కాంగ్రెస్ చేపట్టిన ఏ ప్రాజెక్టూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కిందకు పనికిరావని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ పార్టీల నాయకులు పదవుల కోసం పెదవులు మూసుకుని తెలంగాణ ప్రాజెక్టుల గురించి మాట్లాడడం లేదని విమర్శించారు.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు పూర్తి చేయాలని.. 5,10 వేల కోట్లు కేటాయిస్తే పనులు పూర్తవుతాయని ఏడాదిగా మొత్తుకుంటున్నా కాంట్రాక్టర్ల బిల్లులు ఇచ్చారు తప్పితే పెండింగ్ పనులను పూర్తి చేయడం లేదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. పెండింగ్ పనులు పూర్తి చేస్తే నీళ్లు వస్తాయని చెబుతున్నా .. వాటిని పూర్తి చేయకుండా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నుండి నీళ్లు రాలేదని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి నీళ్లిచ్చింది కేసీఆర్ ప్రభుత్వం అని గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పటికైనా ఈ నాలుగు నెలలలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ వెంట మేము ఢిల్లీకి వస్తాం..తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడుతామని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. కేవలం 86 వేల కోట్లు ఖర్చు చేసిన కాళేశ్వరం ఎత్తిపోతల మీద కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేసిందని మండిపడ్డారు. లక్ష కోట్లు అవినీతి జరిగిందని అబద్ధపు ప్రచారం చేసిందని.. ఇప్పుడు అదే కాళేశ్వరం నీళ్లతో హైదరాబాద్ గొంతు తడుపుతున్నది వాస్తవం కాదా ? ఎన్ని రోజులు అబద్ధాలతో కాలం గడుపుతారని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ అవివేకం, అవినీతి మూలంగా ఆరు దశాబ్దాలు తెలంగాణ ఆగమైపోయిందన్నారు. కేసీఆర్, హరీశ్ రావు, కేటీఆర్ మీద ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ అభాండాలు వేస్తూ కాలం గడుపుతున్నారని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. ఈ వానాకాలంలో ఒక్క కృష్ణా నది నుంచి ఏపీ ప్రభుత్వం 660 టీఎంసీలను హక్కులకు విరుద్ధంగా వాడుకున్నదని తెలిపారు. ప్రస్తుతం నాగార్జున సాగర్ నుంచి ప్రతి రోజూ పది వేల క్యూసెక్కులు కొల్లగొడుతున్నా సీఎం రేవంత్ రెడ్డి నోరెత్తడం లేదని విమర్శించారు. అక్రమంగా తరలిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు నోరేత్తి మాట్లాడుతున్నా.. రేవంత్ రెడ్డి మాత్రం నోరు తెరవడం లేదని అన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో రైతుబంధు, రైతుభీమా, 24 గంటల కరెంటు, ఐటీ, పంటల కొనుగోళ్లు, పారిశ్రామిక విధానంతో తెలంగాణ తలసరి ఆదాయాన్ని 3.26 లక్షలకు తీసుకెళ్లామని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. తెలంగాణను దేశంలోనే అత్యంత సుసంపన్నమైన రాష్ట్రాంగా తీర్చిదిద్దాం.. ఏడాదిలో రైతుల ఆత్మహత్యలు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు, విద్యార్థుల మరణాలతో తెలంగాణను తిరోగమనంలోకి తీసుకెళ్లారని చెప్పారు. ఫించన్లు రూ.4 వేలు, మహిళలకు నెలకు రూ.2500, రైతుభరోసా రూ.15 వేలు ఇస్తామని చెప్పి రూ.12 వేలు ఇస్తామని, మూడు ఎకరాల వరకు కూడా ఇవ్వకుండా అందులో 10 లక్షల ఎకరాలు రైతుల భూములు గయాబ్ చేశారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో అడుగు అడుగునా మోసం .. వంచన .. ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. ఈ విషయాల మీద ఏ మంత్రి మాట్లాడతాడో చెప్పండి .. బహిరంగ చర్చ చేద్దామని డిమాండ్ చేశారు.నదీజలాల వాడకం విషయంలో కేసీఆర్ మీద, హరీశ్ రావు మీద ఆరోపణలు చేయడం సిగ్గు చేటు అని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. అసలు తెలంగాణ ప్రాజెక్టుల మీద కేసులు వేసింది కాంగ్రెస్ పార్టీ నేతలు కాదా అని ప్రశ్నించారు. మిగులు జలాల పేరుతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అబద్దాలు చెబుతున్నాడని.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. కరువు ఫ్లోరైడ్, వలసలు, ఆకలి చావులు, ఆత్మహత్యలు, అంబలి కేంద్రాలు, గంజి కేంద్రాలు, బలవంతపు మరణాలు.. ఇవి కాంగ్రెస్ తెలంగాణకు ఇచ్చిన కానుక అని విమర్శించారు. గ్రామాలలో ప్రజలు అందరూ పొట్టకూటి కోసం వలసలు వెళ్లిన దుస్థితి .. గత పదేళ్లలో తెలంగాణ గ్రామాలు ఎంత బాగుపడ్డాయో అందరికీ తెలిసిందే అని అన్నారు. తెలంగాణలో సాధారణ రైతులు కూడా క్యూసెక్కులు, టీఎంసీల గురించి మాట్లాడుతున్నారు అంటే కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ఉద్యమమే అని అన్నారు. కేసీఆర్ మీద, బీఆర్ఎస్ ప్రభుత్వం మీద ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలకు వాస్తవాలు తెలుసు .. గత ప్రభుత్వం కన్నా ఎక్కువ పనులు, ఎక్కువ ప్రయోజనాలు చేస్తేనే ప్రజలు గుర్తిస్తారని తెలిపారు. తెలంగాణ తెచ్చిన పదేళ్ల కాలంలో ఒక్కొక్క రంగాన్ని అభివృద్ధి చేసి తెలంగాణను దేశంలో అత్యున్నత స్థానంలో నిలబెట్టామని తెలిపారు.

## కూతురు పెళ్లిలో గుండెపోటుతో తండ్రి మృతి..

▸ **కామారెడ్డి జిల్లాలో కలకలం..**



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి)** కూతురు పెళ్లిలో తండ్రి కుప్పకూలిన ఘటన బిక్కనూర్ మండలంలో చోటు చేసుకుంది .రామేశ్వర్ పల్లికి చెందిన బాల్ చంద్రం తన కూతురు వివాహానికి బి టి ఎస్ చౌరస్తా లోని ఓ కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారు పెళ్లి క్రతువులో భాగంగా బాల్ చంద్రం కూతురు కాళ్లు కడిగిన అనంతరం ఆకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలిపోయాడు వెంటనే అతడిని కామారెడ్డి లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు చికిత్స పొందుతూ బాల్ చంద్రం మృతి చెందాడు. దీంతో కళ్యాణ మండపంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

రావుల పోషాలు

## మరణం తీరని లోటు



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :**కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన రావుల పోశాలు(90), శుక్రవారం రోజున కన్ను మూసారు. వీరి అంత్య క్రియలు ఇల్లంతకుంట చివరిలో స్మశాన వాటికలో అశ్రు నయనాలతో కడసారిగా బంధు, మిత్రులు వీడ్కోలు పలికారు. అందరి ఆదరాభిమానాలు చూరగొన్న రావుల పోశాలు మరణం తీరని లోటని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోతుగల్లు మాజీ సర్పంచ్, వీరన్న ఆర్టిఐ నేత చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్. వారి పార్థివ దేహం మీద పూల మాలలు వేసి నివాళులర్పించారు. సుమారు రెండు గంటలు పాటు శవ యాత్ర కొనసాగగా ఇల్లంతకుంట లో తాటి వనములో స్మశాన వాటికలో వారి కుమారుడు ఈ అంత్యక్రియల జరిగాయి కార్యక్రమంలో కోడలు కుమారులు మనవళ్లు మనవరాలు బంధుమిత్రుడు ఘనంగా నివాళులర్పించారు. అధిక సంఖ్యలో బంధు మిత్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మాజీ మున్సిపల్ చైర్మన్..



**చట్టం:** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డి మండలంలోని అల్మాజీపూర్ , మల్కపూర్ గ్రామాలలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ శుక్రవారంప్రచారం నిర్వహించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో గ్రాడ్యుయేట్స్ (సంతోష్ , అరుణ్ గౌడ్, దత్తు, నరేష్ మరియు షేఫియొద్దీన్) పలువురు ఓటర్ల గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి (అల్ఫోర్స్) వూట్కూరి నరేందర్ రెడ్డి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సామెల్, ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, అల్మాజీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దత్తు, బిక్కనూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ గోనె శ్రీకాంత్, వెల్లుట్ల సంతోష్ కుమార్ తదితరులున్నారు..

## ఎంపల్లి లో ప్రారంభంమైన హరినామ సప్తాహ



**చట్టం, నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని ఎంపల్లి హనుమాన్ మందిర్ ఆవరణంలో స్థానిక శ్రీ రుక్మిణి పాండురంగ మందిరములో మహాశివ రాత్రి ని పురస్కరించుకొని వైష్ణవ సాంప్రదాయ అఖండ హరినామ సప్తహమును శుక్రవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా వైష్ణవ సాంప్రదాయ భక్తులు మాట్లాడుతూ..శ్రీ సంత దేహు నివాసి పంచమ వేద లిఖితుడు తుకారం మహారాజ్ అని అన్నారు. తుకారం మహారాజ్ మనిషిగా పుట్టిన ప్రతి మనిషి మాధవునిగా మారవచ్చని మారాలని పంచమ వేదము ద్వారా మానవాళికి హితోపదేశం చేశారని అన్నారు. తుకారం మహారాజ్ తాను స్వయంగా ఆచరించి భగవత్ నామస్మరణ చేసి మానవ దేహముతో వైకుంఠానికి వెళ్లారని అన్నారు. శుక్రవారం మొదలయి సప్త దినములు కొనసాగుతుందాన్నారు. సప్తహా శ్రీ సంత్ తుకారాం మహారాజ్ ప్రేరేపణతో ప్రతి సంవత్సరము లాగానే నిరంతరము అఖండితంగా ప్రతి సంవత్సరం అఖండ హరినామ సప్తాహమును మాఘ మాసము అస్టిమి రోజున మొదలుకొని మాఘమాసము అమావాస్య కాలా కీర్తనతో ముగిస్తుందని అన్నారు. దైవదిన కార్యక్రమాలు బ్రహ్మ ముహూర్తము 5 గంటల నుంచి శ్రీ సీతారామన్జనేయ, శ్రీ పార్వతి పరమేశ్వరుని, శ్రీ రుక్మిణిపాండురంగని, ప్రత్యేక అభిషేకాలు మంగళ నిరంజనాలు, 9 గంటల నుంచి ఒంటిగంట వరకు పంచమ వేదమైన తుకారాం మహారాజ్ గాథా భజన, సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు ప్రవచనం, 6 గంటల నుంచి 8 గంటల వరకు హరి పాట్, రాత్రి 9 గంటల నుంచి 11 గంటల వరకు హరి సంకీర్తన, రాత్రి 12 గంటల నుంచి 3 గంటల వరకు హరి జాగరణ,3 గంటల నుంచి 5 గంటల వరకు కాకడ హారతి, ప్రతినిత్యం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిసరాల భజన మండలి భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

▸ **పరకాల ఎమ్మెల్యే,హుజురాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**చట్టం / పరకాల:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని,హుజురాబాద్ నియోజకవర్గం నుంచి మంచి మెజారిటీ ఇవ్వాలని పరకాల ఎమ్మెల్యే రెవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు.శుక్రవారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణ,మండల కోఆర్డినేటర్ల సమీక్షసమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం నుండి సత్తా చాటాలని కోఆర్డినేటర్ లను కోరారు.హుజురాబాద్ నియోజకవర్గంలోని పట్టభద్రుల ఇంటికి వెళ్లి ఓటరును నేరుగా కలవాలని సూచించారు. ప్రతి కార్యకర్త కష్టపడితేనే విజయం సాధిస్తామని తెలిపారు.పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అది ఓటర్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## బీర్కూరులో ఉపాధి హామీ సామాజిక తనిఖీ..



**చట్టం బీర్కూర్ :** బీర్కూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉపాధి హామీ పథకం లో భాగంగా 202324 ఆర్థిక సంవత్సరంలో చేసిన పనులకు సంబంధించి నిర్వహించిన 15 వ విడత సామాజిక తనిఖీ యొక్క ఇన్ హౌస్ ప్రజా వేదిక నిర్వహించారు, MLC election code వున్నందు వలన ఇన్ హౌస్ ప్రజవేదిక నిర్వహించడం జరిగింది,సామాజిక తనిఖీ బృందం వారు గ్రామాల వారీగా సమాచారం చదివి వినిపించడం అయినది. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారి వామన్ రావు వచ్చిన అభియోగల పై నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా విజిలెన్స్ అధికారి ప్రశాంత్ కుమార్ , ఎంపిడిఓ భాను ప్రకాష్ , ఎంపీవో మహబూబ్ , ఏ పి ఓ అక్మల్ , యస్ ఆర్ పి మహేష్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు ఉపాధి హామీ సిబ్బంది మరియు సామాజిక తనిఖీ బృందం వారు పాల్గొన్నారు.

## మహిళ సాధికరణకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ బిజెపి...

▸ **హనుమకొండ జిల్లా బిజెపి కార్యదర్శి ఎర్ర రామన్న..**



చట్టం/పరకాల : ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా పదవి చేపట్టడం గర్వించదగ్గ విషయమని హనుమకొండ జిల్లా బిజెపి పార్టీ కార్యదర్శి, ఆర్య వైశ్య యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర రామన్న అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ మహిళ సాధికరణలో భాగంగా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తు దేశ రాజధాని అయిన ఢిల్లీలో ఒక వైశ్య బిడ్డను ముఖ్యమంత్రిగా చేసినందుకు ఆర్యవైశ్య సంఘం తరఫున ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి పార్టీ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఇస్తుందని అందుకు నిదర్శనమే ఈరోజు ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా నియమకమైందని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం సంసిద్ధంగా ఉండాలని కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఇంటింటి ప్రచారం



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి, నల్లవెల్లి గ్రామాల్లో బిజెపి మండల అధ్యక్షుడు సత్యనారాయణ సమక్షంలో సిర్నాపల్లి నల్లవెల్లి గ్రామాల్లో పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో భాగంగా ఇంచార్జ్ కేశవరావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం లోలం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆలోచించి మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రానున్న రోజుల్లో బిజెపి రూరల్ గడ్డమీద జెండా ఎగరవేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు ఇచ్చి పేద ప్రజలకు ఇచ్చిన హామీని మరిచిపోతుందని గుర్తు చేశారు. ప్రజల కొరకు ఆలోచించే మన పీఎం నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మనం గెలిపించుకుందామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడు రాజన్న వాసు కన్నె రాజేందర్ నోముల శ్రీనివాస్ మనోహర్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 27న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సెలవు.. ఎందుకంటే..?



**చట్టం, హైదరాబాద్ :** ఈ నెల 27వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సెలవు ప్రకటించింది. వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నియోజకవర్గాల పరిధిలో పని చేసే టీచర్లకు ప్రభుత్వం ప్రత్యేక సెలవు ప్రకటించింది.మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి కూడా అదే రోజు ఎన్నికలు నిర్వహించనున్నారు. పట్టభద్రుల ఓటర్ల విషయంలోనూ సీఈవో కీలక సూచనలు చేసింది. ప్రయివేటు సంస్థలు తమ ఉద్యోగులు ఓటు వేసేలా సహకరించాలని సీఈవో కోరారు. షిఫ్టుల సర్దుబాటు, ఓటు వేసేందుకు సమయం ఇవ్వాలని సూచించారు.

## TS24 న్యూస్ కార్యాలయంపై పోలీసుల దాడి..



**చట్టం :** TS24 న్యూస్ కార్యాలయంపై పోలీసుల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. మహిళా జర్నలిస్టుపై అనుచితంగా ప్రవర్తించిన ఘటన ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా ఉందని విమర్శించారు. మీడియా స్వేచ్ఛను అణగదొక్కేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తోందని అన్నారు.అధికార బలంతో పోలీసులను మీడియాపై ఉసిగొల్పడం గర్హనీయమైన చర్య అని హరీశ్‌రావు మండిపడ్డారు. మహిళా జర్నలిస్టుపై అక్కసుతో పోలీసులు ఓవర్ యాక్షన్ చేయడం, సీసీ కెమెరా డేటాను స్వాధీనం చేసుకోవడం మీడియా స్వేచ్ఛను కాలరాయడమే అని స్పష్టం చేశారు. ఇది సీఎం రేవంత్ రెడ్డి నిరంకుశ, నియంతృత్వ పాలనలో జర్నలిస్టులకు దక్కుతున్న గౌరవం ఇదని కొనియాడారు. 14 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే బెదిరింపులు, పోస్టులు పెడితే భౌతిక దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ఇదేనా మీరు చెప్పిన సో కాల్డ్ ప్రజాపాలన అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యమని కాంగ్రెస్ ఎమర్జెన్సీ పాలనను గుర్తుచేస్తున్నారని అన్నారు.

## కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి.. కాంగ్రెస్ సర్కార్‌కు చల్మెడ లక్ష్మీనరసింహారావు హితవు



**చట్టం:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరుగుతున్న అన్ని రకాల చర్యలపై ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించాలని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు డిమాండ్ చేశారు. ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తే ప్రజల వెంటే ఉంటామన్నారు. మంచి పనులు చేస్తే మా వంతు సహకారం అందిస్తామని, అంతేగానీ ఇష్టం వచ్చినట్లు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ప్రజల పక్షాన ఎల్లప్పుడూ కొట్లాడుతామని చల్మెడ లక్ష్మీనరసింహారావు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్‌తో పాటు మిగతా అధికారులందరూ ఎవరి కనుసన్నల్లో పని చేస్తున్నారో జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. కలెక్టర్ అనాలోచిత నిర్ణయం వల్ల లక్ష మంది పాడి రైతులు ఎంతో ఇబ్బంది పడ్డ విషయాన్ని గుర్తు చేశారు. మిల్క్ చిల్లింగ్ సెంటర్ మూసివేయడం వల్ల రూ.10 లక్షల నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. పాడి రైతులకు జరిగిన నష్టాన్ని ఎవరు భర్తీ చేస్తారో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.పాడి పరిశ్రమ, మిల్క్ కూలింగ్ సెంటర్ అనేది సహకార సంఘం అనేది ఏ ఒక్కరి ఆస్తి కాదని, అందరి ఉమ్మడి ఆస్తి అని గుర్తుంచుకోవాలని చల్మెడ లక్ష్మీనరసింహారావు సూచించారు. జిల్లాల్లో ఎవరి ఆదేశాల మేరకు పాలన కొనసాగుతుంది.. అసలు ప్రజాస్వామ్య వ్యవస్థ ఉందా? అని ప్రశ్నించారు. ఇప్పటివరకు వేములవాడతో పాటు జిల్లా వ్యాప్తంగా జరిగిన ఆసుపత్రి మూసివేత, టీ స్టాల్ మూసివేత, పాలకేంద్రం మూసివేతలు, ఆర్ఎంపీ క్లినిక్ పై దాడులు కక్ష్య పూరితంగా జరిగినట్లు స్పష్టమవుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు జిల్లా ప్రజలకు చక్కటి పాలన అందించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులపై ఇప్పటి వరకు ఓపిక పట్టామని, ఇకపై జిల్లా ప్రజలకు మెరుగైన పాలన అందించాలని.. లేదంటే రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన నిలబడి కొట్లాడుతామని స్పష్టం చేశారు.

## లిఫ్టులో ఇరుక్కున్న బాలుడు.. ప్రాణాలతో కాపాడిన 108 సిబ్బంది



**చట్టం మెహిదీపట్నం:** లిఫ్ట్‌లో ఇరుక్కున్న బాలుడిని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మజీద్ హుస్సేన్, 108 సిబ్బంది కలిసి ప్రాణాలతో కాపాడారు.వివరాల్లోకి వెళ్తే.. శాంతినగర్‌లోని హాకీ గ్రౌండ్ ఎదురుగా ఉన్న మఫర్ అపార్ట్‌మెంట్ లిఫ్టులో అర్నవ్ అనే ఐదు సంవత్సరాల బాలుడు ఇరుక్కున్నాడు. నాలుగో అంతస్తులో ఉండగా ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికులు సమాచారం అందించడంతో నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మజీద్ హుస్సేన్ హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు . పోలీసుల సహకారంతో 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. 108 ఈఎంటి తజుద్దీన్, పైలెట్ సురేశ్ కలిసి బాలుడిని లిఫ్టులో నుంచి తీసుకుని సిపిఆర్ చేస్తూ నీలోఫర్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ డాక్టర్లు మెరుగైన వైద్యం అందించి బాలుడి ప్రాణాలను కాపాడారు. 108 సిబ్బందిని, డాక్టర్లను ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అభినందించారు.

## జీతాలు చెల్లించకుండా బోర్డు తిప్పేసిన ఐటీ కంపెనీ



**చట్టం, మాదాపూర్,** : నిరుద్యోగులను ఆసరాగా చేసుకుని కన్సల్టెన్సీ, ఐటీ కంపెనీలు నిరుద్యోగులకు కుచ్చుటోపి వేస్తున్నాయి. ఉద్యోగం కొరకు వచ్చినవారు దిక్కుతోచని పరిస్థితిలో వేరే దారి లేక లక్షల్లో చెల్లించి మోసపోతున్నారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు ఏడాదికి పదుల సంఖ్యలో జరుగుతున్నాయి. తాజాగా ఓ ఐటి కంపెనీ ఉద్యోగం కొరకు వచ్చిన వద్ద లక్షల్లో వసూలు చేసి రోడ్డు తిప్పేసింది. దీంతో బాధితులు ఏమి చేయాలో పాలుపోక న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించారు. ఈ సంఘటన శుక్రవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్‌లోని పత్రిక నగర్‌లో కన్సల్టెన్సీ, ఐటీ కంపెనీతో ప్రొటెక్ హై పేరుతో ఓ కంపెనీ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. గత పది నెలల క్రితం ఈ కంపెనీలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి వారి వద్ద నుండి రూ. 1.5 నుండి 2 లక్షల వరకు డబ్బులు వసూలు చేసి ఉద్యోగం లో చేర్చుకున్నారు. 9 నెలలపాటు ఉద్యోగులతో పని చేయించుకుని వారికి మూడు నెలల వరకు మాత్రమే జీతాలు చెల్లించారు. మరో 6 నెలలు జీతాలు చెల్లించకుండా కాలయాపన చేస్తుంది.దీంతో బాధితులు కంపెనీ మేనేజ్మెంట్ ని ఇదేమిటని నిలదీసి అడగగా వారికి ఎక్స్‌పీరియన్స్ లెటర్ అందజేసి కంపెనీకి ప్రాజెక్టులు రావడం లేదు, జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉందని చెప్పి తెలివిగా బుకాయించారు. మోసపోయినట్లు తెలుసుకున్న బాధితులు మేము కట్టిన డబ్బులు కూడా ఇప్పటివరకు మాకు అందలేదని, కంపెనీ పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర వార్తా పత్రిక

# పర్లపల్లిలో ఉచిత వైద్య శిబిరం




**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా,శుక్రవారం రోజున మొగుళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పార్లపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాణి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పల్లె దావకాన వైద్యాధికారి డాక్టర్ విద్యాసాగర్ పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో 68 మందికి వైద్య పరీక్షలు చేసి మూడు రక్త నమూనాలు తీసి ల్యాబ్ కు పంపనైనది. ఎన్ సి డి,స్పెషల్ డ్రైవ్ బిపి, షుగర్ పరీక్షలు చేశారు. అనుమానితులను కుష్టు వ్యాధి పరీక్షలు కూడా చేయడం జరిగినది. అదేవిధంగా గ్రామంలో డ్రై డే శానిటేషన్ కార్యక్రమంలో పాల్గొని గ్రామపంచాయతీ సిబ్బందితో సైడ్ కాలువలో తెమోపాస్, ఇంటి లోపల, ఏ సీఎం, మందును పిచికారి చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ అలీమ్, డి పి ఎం ఓ,ఏరియానాయక్, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి ఏఎన్ఎం రజిత ,ఆశా థ్ కార్యకర్తలు సరిత, సునీత, సులోచన, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర వారోత్సవాలు




**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర వారోత్సవాలలో భాగంగా అగ్ని మాపక కేంద్రం మేట్‌పల్లి ఆధ్వర్యంలో ప్రకృతి వైపారీత్యాలు, అగ్నిప్రమాదాలు డిస్టట్ మేనేజ్ మెంట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి బీ మల్లికార్జున యాదవ్ సిబ్బంది పాల్గొన్నారు.వరదలు, నీటి ప్రమాదాలు, విద్యుత్ ప్రమాదాలు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎదుర్కోవాల్సిన విధానములు తెలిపారు. వంట ఇంట్లో సిలిండర్ తో జరిగే ప్రమాదాలు ఎదుర్కోవలసిన జాగ్రత్తలు పద్ధతుల గురించి ప్రయోగ పూర్వకంగా బీ మధుకర్ లీడింగ్ ఫైర్ మైన్ వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఫైర్ ఇంజన్ సహాయంతో ప్రమాద స్థలంలో అనుసరించు విన్యాసములు ఫైర్ సిబ్బంది చేసి చూపించారు. అగ్నిని ఆర్పువిధానములు ఫైర్ సిబ్బంది పిల్లలకు అవగహన కల్పించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ కృష్ణమోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు చౌల లక్ష్మినారాయణ, చందా నాగరాజ్, రవుఫ్, లక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో బిజెపి నేతల విస్తృత ప్రచారం




**చట్టం న్యూస్ జహీరాబాద్:** పట్టుబద్రుల ఎన్నికలలో భాగంగా జహీరాబాద్ పట్టణంలోని ఆయా స్కూల్ యాజమాన్యాలను,టీచర్లను, అదేవిధంగా ప్రైవేటు ఆఫీసులు, పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్ ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి ఆదిలాబాద్,నిజామాబాద్,మెదక్,కరీంనగర్ పట్టభద్రులను కలిసి 27 న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బిజెపి అభ్యర్థి అంజిరెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నౌబాత్ జగన్నాథ్, గొల్ల భాస్కర్, విజేందర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, సుధీర్ బండారి,అరుణ కౌలాస్, బిజెపి పట్టణ రెండవ అధ్యక్షుడు రమేష్ రెడ్డి,అర్చన, సురేష్ పూరి, నరేష్ పాటిల్, అఖిలేష్ యాదవ్, నిఖిల్ , శ్రీనివాస్ మరియు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# చల్లా పరామర్శ..



**చట్టం /పరకాల** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం సంగెం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు,మాజీ ఎంపీటీసీ సౌరం సంపత్ తల్లి యాకమ్మ మృతిచెందగా ఆమె పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి .అదేవిధంగా గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన స్పందన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్..



(**చట్టం కామారెడ్డి ప్రతినిధి**) నూతన గృహప్రవేశం కార్యక్రమంలో శుక్రవారంమాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొన్నారు. ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి అల్లుడు చంద్రశేఖర్ రెడ్డి నూతన గృహ ప్రవేశం వనపర్తి జిల్లా కేంద్రంలో నూతన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై చంద్రశేఖర్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయనతో పాటు మాజీ జెడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ బొండ్ల సాయిలు, సొసైటీ డైరెక్టర్ చెన్నం గారి సుఖేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ షేకావత్ అలీ, మరియు సంతోష్, భిక్కనూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, ఈశ్వర్ గౌడ్, అడవిలింగాల శ్రీనివాస్ రెడ్డి, పోసానిపల్లి లింగం తదితరులున్నారు..

# మాత,శిశువు ఆసుపత్రికి అదనపు వార్డు మంజూరు



**చట్టం న్యూస్ జహీరాబాద్ :** జహీరాబాద్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మాత,శిశువు సంరక్షణ వైద్య ఆరోగ్య ఆసుపత్రి నిర్మాణ పనులను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి పరిశీలించారు.ఇదిలా ఉండగా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ వైద్యులు శ్రీధర్,కిరణ్మాయి వారిని మాత,శిశువు సంరక్షణ వైద్య ఆరోగ్య ఆసుపత్రికి 40 పడకల సిజేరియన్ పోస్ట్ సర్జికల్ అదనపు వార్డు మంజూరుకు కృషి చెయ్యాలని కోరగావారు వెంటనే స్పందించి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లడంతో మంత్రి వర్యులు 40 పడకల సిజేరియన్ పోస్ట్ సర్జికల్ వార్డు మంజూరు చేశారు.దీంతో స్థానిక వైద్యులు హర్షవ్యక్తం చేస్తూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

# జర్నలిస్టులకు ఆరోగ్య జీవిత బీమా

- వారి సంక్షేమానికి బడ్జెట్‌లో తగిన నిధులు
- జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై ఆలోచిస్తున్నాం
- హెచ్‌యూజే -2025 డైరీ ఆవిష్కరణలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**చట్టం, హైదరాబాద్:** జర్నలిస్టులకి హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించడంతో పాటు జీవిత బీమా కల్పించేదానిపై ప్రభుత్వంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయిస్తామన్నారు. ఇండ్ల స్థలాల సమస్యను ఏం చేయాలనే దానిపై ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం సెక్రెటేరియేట్‌లో హైదరాబాద్ యూనియన్ అఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూజేటీడబ్ల్యూజేఎఫ్ ) 2025 డైరీని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్‌యూజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గండ్ర నవీన్ జర్నలిస్టుల సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులు పనిచేయడం లేదని చెప్పారు. జర్నలిస్టుల కుటుంబాలకు ప్రతి ఏడాది రూ.10 లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ స్కీమ్‌లో జర్నలిస్టుల హెల్త్ స్కీం కలిపి అన్ని ప్రయివేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో జర్నలిస్టులకు ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల కోసం రైతు బీమా అమలు చేస్తున్నట్లు.. అక్రిడేటెడ్ జర్నలిస్టులందరికీ జర్నలిస్ట్ బీమా కింద జీవిత బీమా అమలు చేయాలని కోరారు. ఏదైనా కారణంతో జర్నలిస్ట్ చనిపోతే.. వారి కుటుంబాలకు పరిహారం కింద రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలు అందేలా ప్రభుత్వం జర్నలిస్ట్ బీమా పథకం తీసుకురావాలని కోరారు. సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం.. జర్నలిస్టుల ఆరోగ్య బీమా, జీవిత బీమా, హెల్త్ కార్డులపై తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యూజే ట్రెజరర్ బట్టిపాటి రాజ శేఖర్, నాయకులు రామకృష్ణ, మధుకర్, క్రాంతి, ప్రశాంత్, కొడవటి నవీన్, సీనియర్ జర్నలిస్టులు యాదగిరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విజయానికి కార్యకర్తల కృషి అవసరం

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**చట్టం, శంకరపట్నం :** శంకరపట్నం మండలంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం శంకరపట్నం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో గౌరవ మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,శంకరపట్నం మండల గ్రాడ్యుయేట్లు ప్రత్యేకమైన వారన్నారు.ఈ మండలంలో 1963 మంది పట్టభద్రులు ఉన్నారు. విద్యలో ముందుండి, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ గ్రాడ్యుయేట్లు ప్రాంత అభివృద్ధికి బలమైన ఆధారమని వారి త్యాగాలు, ఆలోచనా విధానం సమాజంలో మార్పు తీసుకువచ్చే శక్తిని కలిగి ఉందని ప్రశంసించారు. రాబోయే ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి,ని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలి. నరేందర్ రెడ్డి,సాధారణ స్థాయి నుంచి కాంగ్రెస్ అభ్యర్థి స్థాయికి ఎదిగారని ఆయన నాయకత్వం యువతకు స్ఫూర్తిదాయకం. ఆయన గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి దారితీస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి సంబంధించిన అంశాలను హైలైట్ చేస్తూ,కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ నిరుద్యోగ యువతకు అండగా ఉంటుంది. పార్టీ ఏర్పాటైన తర్వాత కేవలం ఒక సంవత్సరంలోనే 55వేలపైగా ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ అని ఆయన అన్నారు. చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటు ఇన్‌చార్జి వేలిచాల రాజేందర్ రావు,టీపీసీసీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షులు గోపాగోని బస్వయ్య గౌడ్, కొత్తగట్టు ఆలయ చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి, హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తణుకు ప్రభాకర్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, చింతి రెడ్డి పద్మా రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి,ఎండి జాంగిర్, తాటికొండ సదానందం, గండికోట రవి,యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ, యువజన కాంగ్రెస్ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న తూప్రాన్ లో ఉచిత వైద్య శిబిరం

- రీఎక్స్ పర్ట్ మరియు మెడ్ వన్ సూపర్ స్పెషాలిటీ నిష్ణాతులైన వైద్యులచే



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని శ్రీనివాస్ నర్సింగ్ హోం ఎదురుగా హెచ్.పి పెట్రోల్ పంపు వద్ద ఫిబ్రవరి 22 శనివారం ఉదయం రీఎక్స్ పర్ట్, మెడ్ వన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు చెందిన నిష్ణాతులైన వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంప్ మేనేజర్ డాక్టర్ ఆనంద్ తెలిపారు. సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు ప్రస్తుతం తూప్రాన్ లో అందరికి అందుబాటులోకి తెచ్చి మెరుగైన వైద్య సేవలు అందించే సదుద్దేశంతో తూప్రాన్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇట్టి సదవకాశం ను తూప్రాన్ పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కేటీఆర్ టీ స్టాల్ ఎత్తివేత.. ట్రాక్టర్‌లో తరలించిన మున్సిపల్ అధికారులు



**చట్టం న్యూస్:** సిరిసిల్ల బతుకమ్మ ఘాటు వద్ద కేటీఆర్ ఫోటోతో ఏర్పాటు చేసిన కేటీఆర్ టీ స్టాల్‌కు ట్రేడ్ లైసెన్స్ లేదంటూ మున్సిపల్ అధికారులు మూసివేయించిన ఘటన మరువకముందే మరోసారి చిరు వ్యాపారిపై దౌర్జన్యం చేశారు. హోటల్ యజమాని బత్తుల శ్రీనివాస్‌కు కనీస సమాచారం ఇవ్వకుండానే, హోటల్లోని సామాగ్రిని కూడా తీసుకొనివ్వకుండానే క్రేన్ సహకారంతో టీ స్టాల్ మున్సిపల్ అధికారులు సినారె కళామందిరానికి తరలించారు. మార్గమధ్యంలో అడ్డుకునే ప్రయత్నం చేసిన బత్తుల శ్రీనివాసును పోలీసులు స్టేషన్‌కు తరలించారు. అడ్డుకోవడం, ఆందోళన చేయడం లాంటివి చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు శ్రీనివాస్‌ను హెచ్చరించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు చక్రపాణి, తదితర నాయకులు పోలీసు స్టేషన్‌కు చేరుకుని బాధితుడికి భరోసానిచ్చారు.

# బీఈడీ, ఎంఈడీ కోర్సుల వన్ టైం ఛాన్స్ పరీక్షా తేదీల ఖరారు ఉస్మానియా యూనివర్సిటీ

**చట్టం న్యూస్:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ, ఎంఈడీ కోర్సుల వన్ టైం చాన్స్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.బీఈడీ (ఇయర్ వైజ్), బీఈడీ (సెమిస్టర్ వైజ్), ఎంఈడీ (సెమిస్టర్ వైజ్) వన్ టైం చాన్స్ పరీక్షలను వచ్చే నెల ఆరవ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు. ఎంబీఏ వన్ టైం ఛాన్స్ పరీక్షా ఫలితాలు విడుదల ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ వన్ టైం ఛాన్స్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (సీబీసీఎస్), ఎంబీఈ (నాన్ సీబీసీఎస్) కోర్సుల వన్ టైం చాన్స్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www.osmania.ac.in లో చూసుకోవాలని సూచించారు.

# రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిని కలిసిన ఢిల్లీ సీఎం రేఖా గుప్తా



**చట్టం :** ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నాయకురాలు రేఖా గుప్తా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ మధ్యాహ్నం ఆమె రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్‌ను కలిశారుముందుగా రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన సీఎం రేఖా గుప్తా.. అక్కడ ద్రౌపదీ ముర్మును (President Droupadi Murmu) మర్యాదపూర్వంగా కలిశారు. అనంతరం వైస్ ప్రెసిడెంట్ ఎన్‌క్లేవ్‌లో ఉపరాష్ట్రపతి ధన్‌ఖర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరితోనూ సీఎం ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి కార్యాలయాలు ఎక్స్ వేదికగా పోస్టు చేశాయి.

# దొంగ నోట్ల ముద్రణకు చైనా సామగ్రి



**చట్టం,నరసాపురం:** చైనా నుంచి కలర్ సెక్యూరిటీ పేపర్స్ దిగుమతి చేసుకుని ఆధునిక ప్రింటర్‌లు, స్కానర్‌ల సహాయంతో దొంగ నోట్లు ముద్రించేందుకు ప్రయత్నించిన మహ్మద్ ఇస్మాయిల్ ఖాన్‌ను అరెస్ట్ చేసినట్టు నరసాపురం టౌన్ సీఐ యాదగిరి తెలిపారు. శుక్రవారం సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణానికి చెందిన మహ్మద్ ఇస్మాయిల్ ఖాన్ సులభంగా డబ్బు సంపాదించాలన్న ఆశతో దొంగ నోట్లు ముంద్రించి చెలామణి చేయాలని యోచించాడు. ఇందుకు ఆలీబాబా వెబ్‌సైట్ ద్వారా చైనా నుంచి సెక్యూరిటీ కలర్ పేపర్‌లను రప్పించాడు. నోట్లు ముద్రణకు ఆధునిక టెక్నాలజీతో ఉండే ప్రింటర్, స్కానర్‌ను కొనుగోలు చేశాడు. గుట్టుగా కొంత పేపర్‌ను వినియోగించి రూ.500 నోట్లను ముద్రించాడు. అయితే ఆనోట్లు సక్రమంగా రాకపోవడంతో పేపర్‌లో లోపం ఉందని వాటన్నింటిని చించివేశాడు. అయితే నిందితుడు ఆలీబాబా వెబ్‌సైట్ ద్వారా సెక్యూరిటీ పే పర్‌ను దిగుమతి చేసుకున్న విషయాన్ని ఢిల్లీ కస్టమ్స్ అధికారుల నోటీసుకు వచ్చింది. వెంటనే ఢిల్లీ అధికారులు విజయవాడ కస్టమ్స్ అధికారులను అలర్ట్ చేశా రు. సీనియర్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధి కారి నాగభూషణం ఆధ్వర్యంలో ఒక బృం దం నరసాపురం వచ్చి పోలీసుల సహాయంతో నిందితుడు గృహంలో సోదాలు జరిపారు. ప్రింటింగ్ సామగ్రితోపాటు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసకుని నిందితుడుని అరెస్ట్ చేసినట్టు సీఐ యాదగిరి తెలిపారు. సమావేశంలో ఎస్ఐ ముత్యాలరావు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఐదుగురికి జరిమానా



**చట్టం, పాచిపెంట:** ఇటీవల డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబ డిన పాచిపెంట పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన ఐదుగురికి జేఎఫ్‌సీఎం మెజిస్ట్రేట్ వి.కన కలక్ష్మి జరిమానా విధించినట్టు ఎస్ఐ కె.వెంక టసురేష్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేక ర్లతో మాట్లాడారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితు లకు ఒక్కొక్కరికి రూ. 10వేలు చొప్పున జరి మానా విధించినట్టు తెలిపారు. రెండోసారి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికినట్లయితే మూడు నెలల జైలు శిక్ష విధిస్తామని జేఎఫ్‌సీఎం కోర్టు హెచ్చరించినట్లు చెప్పారు.

# ప్రారంభమైన యమునా నదిలో కాలుష్య ప్రక్షాళన



**చట్టం,న్యూఢిల్లీ :**దేశ రాజధాని న్యూఢిల్లీలోని యమునా నదిలో కాలుష్య ప్రక్షాళన పనులు ప్రారంభమైనాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం.. ఇంకా చెప్పాలంటే.. ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా బాధ్యతలు చేపట్టే రెండు రోజుల ముందు ఈ నదీ ప్రక్షాళన కార్యక్రమం మొదలైంది. యమునను శుభ్రపరిచే కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో.. యంత్రాల సహాయంతో నదిలో చెత్తను తీసివేస్తున్నారు.అందుకోసం ఢిల్లీ ప్రభుత్వం పక్కా కార్యాచరణ రూపొందించింది. అందులోభాగంగా.. చెత్త స్కిమ్మర్లు, కలుపు మొక్కలు తీసే యంత్రాలతో నదిలో క్లీనింగ్ పనులు చేపట్టారు. యమునా నదిని శుభ్రం చేసేందుకు బహుముఖ వ్యూహంతో ప్రభుత్వం ముందుకు వెళ్లోంది. మూడు సంవత్సరాల్లో యమునా నదిని ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా ఢిల్లీ ప్రభుత్వం నిర్దేశించుకొంది.

# యాదగిరిగుట్ట స్వర్ణ విమాన గోపుర మహా కుంభాభిషేకానికి కేసీఆర్‌కు ఆహ్వానం

**చట్టం:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం స్వర్ణ విమాన గోపురానికి ఈ నెల 23న మహా కుంభాభిషేకం కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, యాదగిరిగుట్ట పునర్నిర్మాణ కర్త, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఆలయ పూజారులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.మార్చి 1 నుంచి 11 వరకు జరిగే యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాల్సిందిగా కేసీఆర్‌ను ఆలయ పూజారులు కోరారు. ఈ మేరకు యాదగిరిగుట్ట దేవస్థానం ప్రధాన పూజారి, ఆలయ కార్యనిర్వహణ అధికారులతో కూడిన బృందం శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో కేసీఆర్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD, PRINTED AT INDUR OFFSET PRINTERS, OPP:CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD 503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE, PUBLISHED AT H. NO. 33486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD503001, NIZAMABAD DISTRICT, TELANGANA STATE. EDITOR: SIRIGADA PRASAD, RNI REGD NO: TELTEL/2010/32350, CELL: 9948884497, EMAIL: sirigadaprasad99@gmail.com